
ప్రజాశక్తి


గురువారం 2 ఫిబ్రవరి 2023 | 12 పేజీలు



తిరుపతి



చిత్తూరు



ఎన్ని'కల' బడ్జెట్

జిల్లాకు మొండి చేయి
'ప్రత్యేక' వరాల ఊసేలేదు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

విత్తమంత్రి నిర్మలా సీతారామన్ ఉమ్మడి జిల్లాలకు మొండి చేయి చూపించారు. ప్రత్యేక వరాలు ఏమీ లేకుండా పోయాయి. కనీసం వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కూడా విడుదల చేయలేదు. ఎప్పటిలానే ఈసారీ జిల్లా వాసులకు నిరాశే మిగిలింది. దీంతో అభివృద్ధి పథంలోకి వెళ్లేందుకు వీల్లేకుండా పోయే పరిస్థితి తలెత్తింది. జిల్లాలో ఉన్న నిరుద్యోగాన్ని పోగొట్టేందుకు గానీ, ఆర్థిక పరిస్థితి మెరుగు పడేందుకు గానీ చర్యలు చేపట్టలేదు. ఎప్పటిలానే పథకాలకు నిధులు కేటాయించడం మినహా కొత్తగా ప్రకటనలు లేకుండా పోయాయి.

ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలున్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని విద్యాసంస్థలు తిరుపతి జిల్లాలో ఉన్నాయి. వీటికి నిధులు కేటాయించలేదు. కనీసం వీటిని ఆధునీకరించేందుకు కూడా పూనుకోలేదు. మన్నవరం ప్రాజెక్టును నిలుపుకుంటామనే హామీ ఈ సంవత్సరం కూడా లేకుండా పోయింది. వెనుబడిన ప్రాంతాల అభివృద్ధికి గతంలో నిధులు కేటాయించేవారు. బిజెపి వచ్చాక ఇది పూర్తిగా అటకెక్కింది. ఈ బడ్జెట్‌లో దానిపై జిల్లా వాసులు ఆశగా ఎదురు చూశారు. అయితే ఎక్కడా దీని ఊసే లేకుండా పోయింది. రేణిగుంటలో సిఆర్‌ఎస్‌ను ఆధునీకరించేందుకు తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా దీనికి నిధులు కేటాయింపులు లేకుండా 2 లో

(మొదటిపేజీ తరువాయి)

ఎన్ని'కల' బడ్జెట్

పోయాయి. తిరుపతి రైల్వేస్టేషన్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరించే హామీగానే మిగిలిపోయింది. ఇక్కడ నిత్యం యాత్రీకులు వస్తుంటారు, వెళుతుంటారు. వారి అవసరానికి తగ్గట్లుగా కేటాయింపులు లేకుండా పోయాయి. అలాగే వేతన జీవులకు ఈ బడ్జెట్ నిరాశ పరిచింది. గతంతో పోల్చితే రూ.50వేలు మాత్రమే పన్ను మినహాయింపు ఇచ్చారు. మెజారిటీ ఉద్యోగుల డిమాండును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉపాధిహామీ పథానికి నిధుల కొర్రీ పెట్టింది. ఈ ప్రభావం జిల్లాలోని 10 లక్షల కూలీలపైన పడనుంది.

మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త పొదుపు పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ కింద ఇందులో రెండు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టవచ్చు. రెండు లక్షలు డిపాజిట్ చేయొచ్చు. దీనిపై 7.5 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

తగ్గేవి...

మొబైల్, ల్యాప్‌టాప్, డీఎస్ఎల్ఆర్‌ల కెమెరా లెన్సులు, టీవీ ప్యానెల్ పార్టులు, లిథియం బ్యాటరీలు, ఎలక్రిక్ వాహనాలు, దేశీయంగా ఉత్పత్తి చేసే రొయ్యల ఆహారం, డైమండ్‌ల తయారీ వస్తువులు.

పెరిగేవి...

బంగారం, ప్లాటినంతో తయారు చేసే వస్తువులు, వెండి ఉత్పత్తులు, సిగరెట్లు, దిగుమతి చేసుకునే ఎలక్రిక్ చిమ్నీలు, రాగి తుక్కు, రబ్బర్.

నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట : ప్రొఫెసర్ క్రిష్ణమూర్తి

అవస్థాపన సౌకర్యాలకు, యువత నైపుణ్యాభివద్ధి కి ఈ బడ్జెట్ పెద్ద పీట వేసింది. మూలధన పెట్టుబడులు రూ. 7.3 లక్షల కోట్ల నుంచి రూ. 10.0 లక్షల కోట్లకు, అనగా 33.4 శాతం మేరకు పెంచబడింది. రైల్వేల అభివద్ధి కి, రూ. 2.4 లక్షల కోట్లతో పాటు అవస్థాపన సౌకర్యాలకు, రాష్ట్రాలకు వడ్డీ లేని దీర్ఘ కాల రుణం ఇవ్వడానికి ఈ బడ్జెట్ ప్రతిపాదించింది.

ఎన్నికల స్టంట్ : పి.మురళి, సిపిఐ



బడ్జెట్ అంతా ఎన్నికల స్టంట్. త్వరలో తొమ్మిది రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపొందించింది. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలకు ఒరిగిందేమీ లేదు. రాష్ట్రాల నుంచి జీఎస్‌టి రూపంలో కోట్లాది రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారు. బడ్జెట్‌లో పెట్రోల్ డీజిల్‌కు జీఎస్‌టి సుంకం తగ్గించలేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వంట గ్యాస్ మండిపోతోంది. కర్నాటకకు వ్యవసాయానికి 5,400 కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో మోటార్లకు మీటర్లు బిగించి వేధిస్తున్నారు.

వేతన జీవికి ఊరట
ఆర్‌జెయుపి, టి.గోపాల్

ఎనిమిది సంవత్సరాల నుంచి ఆదాయపు పన్ను పరిమితి పెంచడం కోసం ఎదురుచూస్తున్న వేతనజీవికి పరిమితిని పెంచడం ఊరట. మూడు లక్షలకు పెంచారు. సీనియర్ సిటిజన్లకు బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటే నిల్వ మొత్తాన్ని 15 లక్షల నుంచి 30 లక్షలకు పెంచడం హర్షించదగిన విషయం. ఐదు లక్షల వరకు ఉన్న ఆదాయ పరిమితిని ఏడు లక్షలకు పెంచారు. టివి, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రికల్ వాహనాలపైన పన్ను శాతం తగ్గించడం సంతోషించదగిన విషయం.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల మండిపాటు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్‌గా ఉందే తప్ప ప్రజాప్రయోజనాలు ఏమాత్రం లేవని పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు మండిపడుతున్నారు. ఎప్పటిలానే జిల్లాకు మొండిచేయి చూపిందే తప్ప జిల్లాకు ఏ ఒక్కటి ప్రకటించలేదన్నది ప్రజల ఆవేదన. ఎప్పటిలానే ఈసారీ కార్పొరేట్లకే అనుకూలం.

ఒరిగిందేంటి...: వి.నాగరాజు, సిపిఎం



కేంద్ర బడ్జెట్ వల్ల తిరుపతి ప్రజలకు ప్రత్యేకించి ఒరిగిందేమీ లేదు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు కేటాయింపులు లేవు. మన్నవరం ప్రాజెక్టు ఊసేలేదు. రేణిగుంట సిఆర్ఎస్ బలోపేతం చేయడానికి అవసరమైన కేటాయింపులు లేవు. తిరుపతి రైల్వేస్టేషన్ అంతర్జాతీయ స్థాయి కలగానే మిగలనుంది. ఆచరణలో కనీస వసతులు లేవు. భక్తుల అవసరాలకు తగినట్లు రైళ్లు లేవు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కర్నాటకకు 5వేల కోట్లు నిధులను కేటాయించింది. అయితే సంక్షోభంలో ఉన్న రాయలసీమ ప్రాంతానికి పైసా కేటాయించకపోవడం అధర్మం. మోడీ ప్రజా వ్యతిరేకర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.

మరోసారి మొండిచేయి : వాడ గంగరాజు, సిపిఎం



కేంద్రం ఎప్పటి మాదిరిగానే 2023-24 బడ్జెట్‌లోనూ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసింది. రాష్ట్ర ప్రజల హక్కు అయిన 'ప్రత్యేకహెూదా'కు మొండిచెయ్యి చూపింది. విభజన హామీల ను పూర్తిగా అటకెక్కించింది. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి బాధ్యత తనదని మొసలి కన్నీరు కార్చిన ప్రధాని గత ఎనిమిది సంవత్సరాలుగా ద్రోహం చేస్తూనే వచ్చారు. రాష్ట్ర అభివద్ధిని అదానికి బిజెపి తాకట్టుపెట్టింది. విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఊసెత్తలేదు. ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కును బలపర్చుకోడానికి ఎలాంటి ప్రతిపాదన లేదు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లా వంటి వెనకబడిన ప్రాంతాల అభివద్ధికి ఎలాంటి నిధులు కేటాయించలేదు. ద్రోహపూరిత బడ్జెట్‌ను నిరసించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

నిరుద్యోగం పోగొట్టే చర్యలేవి : కందారపు మురళి, సిఐటియు



కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్. నిరుద్యోగం పోగొట్టే చర్యలేవీ లేవు. ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న బడ్జెట్‌ను తిరస్కరించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం, జాతీయ ఆరోగ్యమిషన్, జాతీయ విద్యామిషన్, జాతీయ జీవనోపాధుల మిషన్‌లకు కేటాయింపులు పెంచలేదు. ఆకలి సూచికలో వెనుకబడటం, పోషకాహార లోపం తదితరాలతో బాధపడుతున్న ప్రజానీకానికి బడ్జెట్‌లో ఎటువంటి రక్షణ కల్పించలేదు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రూ.600 కూలి పెంచాలని కోరుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ఉపాధి హామీకి కేటాయింపుల్లో తీవ్ర కోత పెట్టింది. పెన్షనర్ల కనీస పెన్షన్ పెంచాలని లక్షలాదిమంది వృద్ధాప్యంలో కోరుతున్నా మోడీకి చెవికెక్కలేదు.

వేతన జీవులకు ఉపయోగం లేదు : ముత్యాలరెడ్డి, యుటిఎఫ్



కొఠారి కమిషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని చెప్పినా ప్రస్తుత బడ్జెట్లో జిడిపిలో 0.3శాతం, మొత్తం బడ్జెట్‌లో 2.5 శాతం మాత్రమే కేటాయించింది. విద్యారంగం పట్ల నిర్లక్ష్యానికి సంకేతం ఇది. గత సంవత్సరం బడ్జెట్‌తో పోల్చుకుంటే 0.12 శాతం పెరిగినట్లు అనిపిస్తున్నా ఏమాత్రం సరిపోదు. అరకొర నిధుల కేటాయింపులతో ప్రభుత్వం విద్య బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు అర్థమవుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాలకు బడ్జెట్లో 2శాతం నిధులు కేటాయించాలి. ప్రస్తుతం 0.7 శాతం మాత్రమే కేటాయించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన పెంచడానికి అవరోధం ఏర్పడుతుంది. ఐదు లక్షల లోపు పన్ను మినహాయింపు ఉంటుదని, లక్ష వరకు స్టాండర్డ్ డిడక్షన్ ఉంటుందని, సేవింగ్స్ మూడు లక్షలుగా ఉంటుందని ఆశించినా నిరాశే మిగిలింది.

చేనేతలకు నిరాశే మిగిలింది : చిన్నరెడ్డిబాబు, చేనేత ఐక్యవేదిక




ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో చేనేతలకు సంబంధించి నిరాశే మిగిలింది. గత ఆర్థిక సంవత్సరంలో 200 కోట్లు ఇచ్చినట్లుగా చూపారు. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో కూడా చూపలేదు. నూతన బడ్జెట్‌లోనూ 200 కోట్లే కేటాయించారు. 2012-13 బడ్జెట్‌లో 2,960.50 కోట్లు కేటాయించి చేనేత ఉత్పత్తులకు, చేనేత కర్మాగారాలకు, కార్మికులకు లబ్దిచేకూరేలా కార్యక్రమాలను రూపొందించేవారు. రానురాను చేనేతలను అణగదొక్కేలా కేటాయింపులు ఉన్నాయి.

దళిత బహుజన వ్యతిరేకం : అంజయ్య, ఆర్‌పిఐ



దేశంలో 80 శాతంగా ఉన్న దళిత, ఆదివాసీ, ఇతర వెనుకబడిన వర్గాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఈ బడ్జెట్ ఉంది. ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, హెలిప్యాడ్స్ కోసం ఇచ్చిన ప్రాధాన్యత దళిత బహుజనులకు లేదు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, పోలవరం ప్రాజెక్టుల ప్రస్తావన లేదు. అదాని, అంబాని లాంటి కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ఉంది. నరేంద్రమోడీ బలహీనుల అభివృద్ధికి వ్యతిరేకం అని మరోసారి రుజువయ్యింది. దళిత గిరిజన ఆదివాసీలకు కేటాయింపులు ఉండవు. వారి ఓట్లు మాత్రం పాలకులకు కావాలి.

ప్రాజెక్టులకు కేటాయింపుల్లేవు : ఎన్.నాగరాజు, సిపిఐ



రాష్ట్రంలో భారీప్రాజెక్ట్ అయిన పోలవరం డ్యాం కి నిధులు కేటాయించకపోవడం రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోవడం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం, విశాఖ రైల్వే జోన్ కి నిధులు కేటాయించకపోవడం, తెలంగాణ సింగరేణి కాంగ్రెస్ కి వేల కోట్లు కేటాయించి ఆంధ్రాలో ఉన్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ నామమాత్రం నిధులు కేటాయించడం అంటే తెలంగాణ ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఓట్లు దండుకోవడానికి అన్నట్లుగా బడ్జెట్ ఉంది.పాలు, చక్కెర ఫ్యాక్టరీల కోసం నిధులు కేటాయించలేదు.

ఉద్యోగులకు నిరాశే మిగిలింది : జివి రమణ, యుటిఎఫ్



వేతన జీవులకు కేంద్ర బడ్జెట్ వల్ల పెద్దగా ఒరిగింది ఏమీలేదు.గతంతో పోల్చితే 50వేలు మాత్రమే పన్ను మినహాయింపు ఇచ్చారు.పెరిగిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా 5 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయాలనే మెజారిటీ ఉద్యోగుల డిమాండ్ ను పట్టించుకోలేదు.7 లక్షల వరకు పన్ను లేదు అనేది కొత్త పన్ను విధానం.ఇది ఉద్యోగులకు ఉపయోగం లేని విధానంగా ఉంది. కేంద్రంలో బిజెపి వచ్చినప్పటినుంచి బడ్జెట్ ప్రకటించిన ప్రతిసారీ వేతన జీవులకు నిరాశ మిగులుస్తూనే ఉంది. సిపిఎస్ ప్రకటించాలని, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూనే ఉన్నాం.



రోటరీ అసిస్టెంట్ గవర్నరుగా శ్యామసుందర రావు

ప్రజాశక్తి -గూడూరు రూరల్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం సొసైటీ మఠం వీధిలో ఉన్న అల్లూరి ఆదిశేషారెడ్డి రోటరీ భవన్ నందు రోటరీ క్లబ్ అధ్వర్యము లో రోటరీ అసిస్టెంట్ గవర్నరుగా నామినేట్ అయినందుకు రొటేరియన్ డాక్టర్ బి. శ్యామసుందర రావు (మయూరి శ్యామ్ యాదవ్)ను రోటరీ 3160 డిస్ట్రిక్ట్ గవర్నరు రోటేరియన్ వోమ్మిన సతీష్ బాబు సత్కరించారు. సతీష్ బాబు ప్రసంగిస్తూ మయూరి శ్యామ్ యాదవ్ ప్రస్తుతము ఈ సంవత్సరంలో కోస్టల్ జోన్ కు అసిస్టెంట్ ట్రెయినర్ గా అద్భుతంగా నెరవేరుస్తు నాడని అన్నారు. సంస్థల ద్వారా పలు సేవాకార్యక్రమాలు చేస్తుంటారని తెలిపారు.

సర్పంచి భర్త వేధింపులతో...

ఫీల్డ్అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - వెదురుకుప్పం (చిత్తూరు జిల్లా)

సర్పంచి అన్బురాశి భర్త అశోక్ తనను వేధిస్తున్నాడంటూ ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నెమ్మ (49) ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన డిప్యూటీ సిఎం సాక్షిగా బుధవారం చోటు చేసుకుంది. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం మారేపల్లి గ్రామానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి విచ్చేశారు. ఎంపిటిసి తోకల మురళి ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమం జరుగుతుండగా తమ ప్రాంతంలో అభివృద్ధి జరగడం లేదంటూ టిడిపి, జనసేన



108లో వెళుతూ...



పార్టీల కార్యకర్తలు జెండాలను కరెంట్ స్తంభాలకు కట్టి నిరసన తెలిపారు. దీంతో వైసిపి కార్యకర్తలు, పోలీసులు అక్కడకు విచ్చేసేసరికి వెనుదిరిగారు. ఇంతలో ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నెమ్మ తనపై సర్పంచి భర్త పెత్తనం చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడని, తనకు న్యాయం చేయాలని డిప్యూటీ సిఎం కార్యక్రమం ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇటీవల జరిగిన సామాజిక తనిఖీల్లో తాను అవినీతికి పాల్పడ్డానని గ్రామస్తులతో చెప్పించి, ఐదు లక్షల రూపాయలు రికవరీ చేయాలని వేధిస్తున్నారని పేర్కొంది. గమనించిన స్థానికులు 108 సాయంతో తిరుపతి రుయాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.



ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లో పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న గేటు పుత్తూరు కామరాజ నగర్ కు చెందిన షేక్ మస్తాన్ ను అరెస్టు చేసి 20 లక్షల విలువ గల వివిధ కంపెనీలకు చెందిన 14 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు అలిపిరి సిఐ అబ్బన్న తెలిపారు. బుధవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని మంగళం పోలీస్ ఔట్ పోస్ట్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలిపిరి సిఐ అబ్బన్న మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలోని అలిపిరి, చంద్రగిరి టౌన్, తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు టౌన్, కార్వేటినగరం, పుత్తూరు, వడమల పేట, తిరుచానూరు, శ్రీకాళహస్తి, తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్లో పరిధిలో షేక్ మస్తాన్ పై గతంలో 18 కేసులు నమోదయి జైలు శిక్ష అనుభవించాడన్నారు. అయినా అతనిలో మార్పు రాకుండా తిరిగి ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతుండడంతో షేక్ మస్తాన్ పై ప్రత్యేక బందం ద్వారా నిఘా ఉంచి బుధవారం మంగళం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయం కూడలి వద్ద అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. షేక్ మస్తాన్ ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై చిన్నరెడ్డప్ప, సిబ్బంది రవిరెడ్డి, ప్రసాద్, స్వయంప్రకాష్, చంద్రశేఖర్, షణ్ముఖలను ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీవారి భక్తుల ఇబ్బందులు పట్టించుకోండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుమలకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి ఇబ్బందులను గుర్తించి టీటీడీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు, సినీ నటి పడాల కళ్యాణి కోరారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తిరుమలలో శ్రీవారి భక్తులను ప్రైవేటు వాహనాల నిర్వాహకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. కరోనాకు ముందు నడకదారి భక్తులకు మార్గమధ్యలోనే దర్శన టోకెన్లు మంజూరు చేసే వారిని, టీటీడీ ఇకనైనా నడకదారి భక్తులకు దర్శన టోకెన్లను మంజూరు చేయాలని కోరారు. కపిల తీర్థం వద్ద పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వందల కొద్ది వాహనాల్లో వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, టిటిడి అధికారులు చొరవ తీసుకొని పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తిరుచానూరు, తిరుపతి గోవిందరాజ స్వామి పుష్కరిణిని తిరుపతికి వచ్చే యాత్రికులకు సందర్శించేలా సౌకర్యాలు, అనుమతులు ఇవ్వాలని టీటీడీని కోరారు. ముఖ్యంగా తిరుచానూరులో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి అక్కడి ప్రైవేట్ పార్కింగ్ వారు అధిక రుసుములు వసూలు చేస్తూ భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, టిటిడి తిరుచానూరులో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలిపిరి నడక మార్గంలో భక్తులు నడవడానికి కూడా వీలు



లేకుండా ఇక్కడి వ్యాపారులు మెట్ల స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, భక్తులు నడిచి పోయేంత వీలుగా టీటీడీ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో ప్రైవేటు హెూటల్ నిర్వాహకులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమ్మకాలపై ఎటువంటి ధరల పట్టికలను హెూటల్ నిర్వాహకులు ఏర్పాటు చేయకపోవడంతో శ్రీవారి భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారన్నారు.

మొబైల్ యాప్‌ను ఎక్కువ మందికి తెలియజేయాలి : జేఈవో

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఇటీవల ప్రారంభించిన టిటిడి దేవస్థానమ్స్ మొబైల్ యాప్ గురించి ఎక్కువ మందికి భక్తులందరికీ తెలిసేలా సమాచార కేంద్రాలు, అనుబంధ ఆలయాల్లో ప్రదర్శించాలని జెఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. టిటిడి సమాచార కేంద్రాలు, అనుబంధ ఆలయాల అధికారులతో జెఈఓ బుధవారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈఓ మాట్లాడుతూ టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఇటీవల ప్రారంభించిన మొబైల్ యాప్ ను ఒక రోజులోనే 10 లక్షల మందికి పైగా డౌన్లోడ్ చేసుకున్నారని చెప్పారు. దీని గురించి మరింత మంది భక్తులకు తెలియజేసి టిటిడి సమాచారం, సేవలు, దర్శన టికెట్లు, గదుల బుకింగ్ ను అందుబాటులో ఉంచాలన్నారు. భువనేశ్వర్ లో గతేడాది ప్రారంభించిన శ్రీవారి ఆలయంలో నూతన సేవలను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. టిటిడి సేవలను, ఇతర సమాచారాన్ని ఆలయం వద్ద ప్రదర్శించాలని సూచించారు. ఈ ఆలయ అభివద్ధికి స్థానిక సలహా మండలి నుండి ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. పెండింగులో ఉన్న కళ్యాణ మండపం పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ఉపమాక ఆలయంలో మార్చి మొదటి వారంలో జరగనున్న స్వామివారి కళ్యాణం, అనంతవరంలో ఈ నెలలో జరగనున్న నాలుగు శనివారాల పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జెఈఓ చర్చించారు. వెంకటపాలెంలోని ఆలయానికి భక్తుల సంఖ్యను పెంచేందుకు వీలుగా రవాణా వసతి కల్పించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించాలని కోరారు. ఒంటిమిట్ట శ్రీ



కోదండరామాలయం వద్ద జరుగుతున్న అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తిరుపతి కపిలేశ్వర స్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయం, తొండమనాడులోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాల్లో త్వరలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, వీటి నిర్వహణకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక, చెక్ లిస్టును సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఫైళ్లు, టెండర్లకు సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆలయంలో గోపూజ కోసం ఆవు, దూడను ఏర్పాటు చేశామని, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వర్చువల్ సమావేశంలో డెప్యూటీ ఈఓ జనరల్ గుణభూషణ్ రెడ్డి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, డెప్యూటీ ఈవోలు లోకనాథం, విజయ కుమార్ పాల్గొన్నారు.



శ్రీచైతన్యలో ఘనంగా స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఘనంగా స్పోర్ట్స్ డే నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ వెంకటప్ప ముఖ్య అతిథిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు. తదనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చూపరులను అలరించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటలూ అవసరమనీ, క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని వెంకటప్ప అన్నారు. ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, ఏజీఎం శ్రీనివాసులు డీన్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



సీఎంఏ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జనవరి31న ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ విడుదల చేసిన ఫౌండేషన్ ఫలితాల్లో తిరుపతి నగర పరిధిలోని ఎమరాల్డ్స్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారని సంస్థ డైరెక్టర్లు ఇ. గిరిధర్ రెడ్డి, కె. విశ్వనాథరెడ్డిలు తెలిపారు. ఈ ఫలితాల్లో 400 మార్కులకు గాను కె. మునివర్షిత 342, డి.రేవంత్ 338, కె.సజనాతాగూర్ 338, కె.బిందుశ్రీ 330, పి.ముస్కాన్ 328, జి.శిరీష 326 సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా మధుసూదనరావు బాధ్యతలు స్వీకరణ

బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం నూతన తహశీల్దార్‌గా మధుసూదనరావు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహశీల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్ నాయుడు డిప్యూటీ కలెక్టర్ పదోన్నతిపై చిత్తూరుకు వెళ్లారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ కార్యాలయంలోని సిబ్బందిని పరిచయం చేసుకుని మండలంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రసూన, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, వీఆర్వోలు తేజ, వెంకటేష్, జగదీష్, రంగయ్య, భాస్కర్ రెడ్డి, వీఆర్ఏలు అనిల్ కుమార్, కొండయ్య పాల్గొన్నారు.



యువగళం...యువోత్సాహం..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'యువగళం' పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో ప్రారంభించిన పాదయాత్ర యువోత్సాహంతో బుధవారం పలమనేరుకు చేరుకుంది. ఈ పాదయాత్రలో యువతీయువకులు, మహిళలు, రైతులు స్వచ్ఛందంగా స్వాగతం పలకడం కనిపించింది. పాదయాత్ర ఆద్యంతం హారతులు, పూలవర్షం, బాణసంచా పేల్చడం గమనార్హం. నారా లోకేష్ అడుగడుగునా అందరినీ ఆత్మీయంగా పలకరించడం ఆకట్టుకుంది. పెద్దఎత్తున స్పందన రావడంతో నారాలోకేష్ సైతం ఉత్సాహంతో అడుగులు వేస్తున్నారు. ఆయనతో పాటు మాజీ మంత్రి అమరనాథరెడ్డి వెన్నంటే ఉన్నారు. ఆరు రోజుల పాటు జరిగే లోకేష్ పాదయాత్రను పూర్తిగా పరిశీలిస్తే మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, దళితులు, బీసీలు చెప్పేవన్నీ సావధానంగా ఆలకిస్తున్నారు. గతంలో టిడిపి పాలనలో ఎలా ఉంది? ప్రస్తుతం వైసిపి సర్కార్ పాలన ఎలా ఉందని బేరీజు వేస్తూ వచ్చే ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ పెంచుతామని, ఇపుడున్న ఇసుక పాలసీని రద్దు చేసి ఉచితంగా ఇస్తామని, యువతకు వచ్చే ఎన్నికల్లో ప్రత్యేక మ్యానిఫెస్టో పొందుపరుస్తామని, ప్రతి ఏటా డిఎస్‌సి ప్రకటిస్తామని, ప్రభుత్వ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని, రాయలసీమ రైతులకు ఉచితంగా డ్రిప్ ఇరిగేషన్ అందిస్తామని, కృష్ణా, గోదావరి జిల్లాలను రాయలసీమకు అందిస్తామని హామీలు ఇస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని భరోసా ఇస్తున్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి హామీలను ఇస్తున్నారు. పాదయాత్ర ఆద్యంతం జగన్ సర్కార్‌పై నిప్పులు, తాము అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలపైన వివరిస్తున్నారు. గతంలో ఎపుడు లోకేష్ పర్యటించి ప్రసంగించినా అడపాదడపా తప్పులు దొర్లేవి. అయితే ఎలాంటి తప్పులు లేకుండా అదరకుండా, బెదరకుండా చెప్పాల్సింది చెబుతూ, నవ్వుతూ, పిడికిలి బిగిస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ ఉత్సాహంగా కనిపిస్తున్న తీరు గతంకంటే భిన్నంగా ఉందని రాజకీయ నాయకుల్లో చర్చ నడుస్తోంది. ముఖ్యంగా టిడిపి హయాంలో శిలాఫలకాలు వేసి అభివృద్ధిని నిలిపేసిన ప్రాజెక్టులపై మండిపడుతున్నారు. నిత్యావసర ధరలపైన పెట్రోల్, డీజిల్ ఉదాహరణగా కర్నాటక రాష్ట్రంలో స్వయంగా పట్టుకుని మరీ తేడా చూపించే ప్రయత్నం చేశారు. ప్రతి వస్తువుపైన ధర పెరగడానికి కారణం రవాణా అని, పెట్రోల్, డీజిల్ పెరగడం వల్లేనని, సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని హామీ ఇస్తూ వస్తున్నారు. ఈ పాదయాత్ర టిడిపి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందన్న చర్చ నడుస్తోంది. ట్రాఫిక్‌కు ఒకవైపే వెళుతూ క్రమశిక్షణగా శ్రేణులను నడుపుతుండటం గమనార్హం. 'భయం అనేది నా బయోడేటాలోనే లేదు' అని సెటైర్లు వేస్తూ కార్యకర్తలతో కలిసి కదులుతున్నారు.

లోకేష్ పాదయాత్రకు నీరాజనం
అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు



సొంత ఎమ్మెల్యేల పైనే జగన్‌కు నమ్మకం లేదు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సొంత ఎమ్మెల్యేల పైనే నమ్మకం లేని సీఎం జగన్ రెడ్డికి అధికారంలో ఉండే అర్హత లేదని టిడిపి కార్పొరేటర్ మునికృష్ణ ఎద్దేవా చేశారు. బుధవారం తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడుతో కలిసి కార్యాలయంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మూడు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారన్నారు. దీనికి నిదర్శనం సొంత పార్టీ ప్రజా ప్రతినిధుల పైనే నమ్మకం లేనప్పుడు ప్రజలను ఏ విధంగా పాలిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రాజీనామా చేయాలన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్వయంగా తన ఫోన్లు ట్యాప్ చేశారని..! జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం లేకుండా ఫోన్ టాపింగ్ చేసే ధైర్యం ఎవరికి ఉంటాదని ప్రశ్నించడాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, అశోక్, ధనంజయ్ పాల్గొన్నారు.



క్యాన్సర్ గుర్తింపు పరీక్షలకు సిద్ధం కావాలి : కలెక్టర్

పజాశక్తి - తిరుపతి టౌన్

ఖర్చుతో కూడుకున్న వైద్యం క్యాన్సరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో నిర్ధారణ, వైద్య సేవలు అందించి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పేద ప్రజలకు అండగా ఉండాలని నిర్దేశించిన మేరకు స్క్రీనింగ్ ప్రణాళిక త్వరగా సిద్ధం కావాలని కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ వైద్య అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ వ్యాధులను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలుమార్లు సూచనలు చేశారని అన్నారు. మరో వారంలోపు ప్రణాళిక సచివాలయ స్థాయి నుండి సిద్ధం కావాలని అన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కనీసం ముగ్గురు వైద్య బృందం ఉన్నారని, వారితో పాటు డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఆ మేరకు ప్రణాళిక బద్ధంగా ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేది ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్షల్లో గుర్తించిన ఎక్కువ కేసులు నమోదైన మండలాలకు ప్రాధాన్యతనిచ్చి వైద్య చికిత్సలు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ హర్షవర్ధన్, స్విమ్స్ అంకాలజీ డా. జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.



తలకోన హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం

తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం యందు తిరుపతి డివిజన్ దేవాదాయశాఖ తనిఖీ ఇన్స్పెక్టర్ పనిరజశేయణ ఆధ్వర్యంలో బుధవారం హుండీ లెక్కించడం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో 65 రోజులకు గాను రూ. 3,69,935 లు ఆదాయం రాగా, అన్నదానం హుండీ ద్వారా రూ. 38,630 ఆదాయం వచ్చినట్లు ఈవో జయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరు పార్లమెంట్ ఇన్‌చార్జిగా కలికిరి నారాయణ స్వామి

ప్రజాశక్తి-పాకాల



కాంగ్రెస్ పార్టీ చిత్తూరు పార్లమెంట్ కు హాత్ సే హాత్ అభయాన్ యాత్ర కో ఆర్డినేటర్ గా కలికిరి నారాయణ స్వామిని బుధవారం నియమించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు ఈమేరకు నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కలికిరి నారాయణ స్వామి మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజక వర్గాలలోని నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పార్టీ బలోపేతం చేస్తానని, తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నమ్మకాన్ని వమ్ము చేయనని కతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన సామాన్యులకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు రిక్త హస్తాలు చూపించారని, ప్రత్యేక హోదా ఊసే లేదని విమర్శించారు. అన్ని వర్గాలు బాగుండాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.

నాడు-నేడు, మధ్యాహ్న భోజన రికార్డులు తనిఖీ

ప్రజాశక్తి -దొరవారిసత్రం

దొరవారిసత్రం మండల పరిధిలోని సింగనాలతూరు, నేలపట్టు మెయిన్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఎంఈఓ మస్తానయ్య తనిఖీ చేశారు ఈ సందర్భంగా ముందుగా సింగనాలతూరు పాఠశాలకు మంజూరైన నాడు నేడు పనులను పరిశీలించి వాటికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు అనంతరం పాఠశాల రికార్డులను, మధ్యాహ్నం భోజనం పథకం యొక్క రికార్డులను పరిశీలించి విద్యార్థుల యొక్క విద్యా విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే క్రమంలో నేలపట్టు మెయిన్ ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసి పాఠశాలకు చెందిన వివిధ రికార్డులను పరిశీలించారు విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేసిన మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని. అలా చేయని వారిపై చర్యలు తప్పవని అన్నారు. భోజనాలు వండే సమయంలో జాగ్రత్తలు పాటించి భోజన పాత్రలపై మూతలు వేయాలని నిర్వాహకులకు సలహాలు సూచనలు అందించారు. వీరితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర కుమార్, హరి తదితరులు ఉన్నారు.



'సంకల్ప' దీక్షను జయప్రదం చేద్దాం : యుటిఎఫ్

ప్రజాశక్తి - బుచ్చినాయుడుకండ్రిగ

బుచ్చినాయుడు కండ్రిగ మండలం పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం ఉదయం యుటిఎఫ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప దీక్షకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని మండల శాఖ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ మంజునాథరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బుచ్చినాయుడు కండ్రిగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, రాష్ట్ర కౌన్సిలర్ జయంతి, జిల్లా అకాడమీ సెల్ కన్వీనర్ వెంకట కష్ణయ్య, మండల కోశాధికారి సతీష్, జిల్లా కౌన్సిలర్ వాసుదేవరావు, కోదండరావు, పల్లమాల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కస్తూరయ్య, మునుస్వామి, ముని కుమారి, ధనంజయులు, పట్టాభి, షేక్ బాబు, విట్టల్ కుమార్, కష్ణ, వాసు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు మీగడ వెంకటేశ్వర్లు మద్దతు

ప్రజాశక్తి -చిల్లకూరు

యుటిఎఫ్ చేపట్టిన 'సంకల్ప' దీక్షకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించారు. మండల పరిధిలో చిల్లకూరు, తిక్కవరం, వల్లిపేడు, పానిచర్ల పాలెం గ్రామాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురుకుల పాఠశాల, కాలేజీ, చిల్లకూరు జడ్పీ హైస్కూల్ నందు. చిల్లకూరు ఎల్ఐసి స్కూల్ నందు. ఉల్లిపాయెడి హై స్కూల్ నందు. పానిచర్లపాలెం హై స్కూల్ నందు, తిక్కవరం హై స్కూల్ నందు గ్రాడ్యుయేట్స్‌లను, ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. సిపిఎస్ రద్దుకై మూడో తారీఖున జరగనున్న సంకల్ప దీక్షకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. రాబోవు గ్రాడ్యుయేట్ ఎలక్షన్లో మీగడ వెంకటేశ్వర్లుకు ఓటేసి గెలిపించాలని ఉపాధ్యాయులు కోరారు. యూటీఎఫ్ నాయకులు మురళీమోహన్, అనిల్. గోపి పాల్గొన్నారు.

పాతకాల్వలో మోహిత్‌రెడ్డి పాదయాత్ర

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'గడప గడపకూ మహాపాదయాత్రలో భాగంగా' తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాతకాల్వ పంచాయతీలో బుధవారం కొనసాగించారు. ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఘన స్వాగతం లభించింది. సర్పంచి విజయలక్ష్మి, ఉప సర్పంచి ప్రకాష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. వైస్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, మండల అధ్యక్షులు పార్లపల్లి దామోదర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెంచుమోహన్ యాదవ్ పాల్గొన్నారు. ఒకటో తేదీ కావడంతో వృద్ధులకు, వికలాంగులకు ఎంపిపి చేతుల మీదుగా పింఛన్ నగదు అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ.4.73 కోట్ల నిధులను అభివృద్ధి పనులకు కేటాయించామని మోహిత్‌రెడ్డి తెలిపారు. వకుళమాత ఆలయంలో సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని పాతకాల్వ మహిళలు ఎంపిపిని కోరారు.



ముఖహాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలి:సిఐటియు

ప్రజాశక్తి - నాయుడుపేట

మున్సిపల్ కార్మికులకు 'ముఖహాజరు' నుంచి మినహాయింపు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకూ మున్సిపల్ కార్మికులు ర్యాలీ చేపట్టి, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు, సీఐటీయూ మండల కార్యదర్శి శివకవి. ముకుంద మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ముఖ హాజరునుంచి మినహాయింపు ఇవ్వాలని, కార్మికులు ఎక్కువమంది నిరక్షరాస్యులుగా ఉండడంతో వారికి పెద్ద ఫోన్లు ఉపయోగించడం తెలియదని తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ కార్డులు అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, తక్షణం ఈఎస్ఐ కార్డులు



మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఆనంతరం మున్సిపల్ మేనేజర్ కు సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు మహేష్ బాబు, మున్సిపల్ ఫెడరేషన్ కార్మికులు చెంగయ్యా, మహా లక్ష్మమ్మ, ఆరావళి మస్తానయ్య , వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



మురికి నీటిని తొలగించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుమల బైపాస్ రోడ్డులో లీలామహల్ నుండి పెట్రోల్ బంక్ వరకు రోడ్డుపై ప్రవాహంలా ప్రవహిస్తున్న మురుగునీటిని తొలగించాలని బుధవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం మాట్లాడుతూ నెల రోజుల నుండి నడి రోడ్డుపై మురుగనీరు కంపు కొడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. మురికి నీరు రోడ్డుపై నిలువ ఉండడం వల్ల తిరుమల కి వెళ్లే భక్తులకు, వాహనదారులకు చాలా అసౌకర్యంగా ఉందని అన్నారు. స్మార్ట్ సిటీలో నడిరోడ్డుపై నిల్వ ఉన్న మురికి నీటి కంపుతో ప్రజలు అవస్థలు పడాలా? అని ప్రశ్నించారు. నిల్వ ఉన్న మురికి నీటిని తొలగించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కనపడుతుందని పేర్కొన్నారు. మురికి నీరు రోడ్డు మీద ప్రవహించకుండా యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ కాలువలో వెళ్లే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడి మురికి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే రెండు రోజుల్లో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. సాయి లక్ష్మి, ఆర్ లక్ష్మి, , పి . బుజ్జి, ఏం జయంతి, కే వేణు, నరేంద్ర, ఏ. రాధాకష్ణ ఎన్. డి శ్రీనివాసులు, ఆర్ మల్లికార్జున రావు, పి ముని రామయ్య, దాసు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

తుడ లేఔట్ల అభివృద్ధికి భూములు కేటాయించండి : చెవిరెడ్డి



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

జిల్లాలో తుడ లేఔట్‌ల అభివృద్ధికి భూములను కేటాయించాలని, కేటాయించిన భూములకు ప్రభుత్వ ధరలను చెల్లించనున్నామని, మోడరన్ టౌన్ షిప్ లు ఏర్పాటు చేయనున్నామని తుడ ఛైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులతో తుడ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి , జే.సి డి.కె బాలాజి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములు, కోర్టు కేసులలో ఉన్న ప్రభుత్వ భూములపై సమావేశమై చర్చించారు. తుడ ఛైర్మన్ మాట్లాడుతూ మోడరన్ టౌన్ షిప్ ల ఏర్పాటు వల్ల మధ్యతరగతి కుటుంబాలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. అన్ని మౌలిక వసతులు విద్యుత్, అంతర్గత రహదారులు, కమ్యునిటీ హాల్సు, రచ్చ బండ వంటి నిర్మాణాలు చేపట్టనున్నామని అన్నారు. ఇప్పటికే సూరప్పకశంలో మధ్య తరగతి కుటుంబాలకు వెయ్యి మంది లబ్ది పొందారని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఉపయోగంలోలేని భూములను కేటాయిస్తే తుడ చేపట్టే అభివద్ధి వల్ల ఉపాధి అవకాశాలు కలుగుతుందని అన్నారు. తుడ పూర్తిగా ప్రజా ప్రయోజనాల కోసం పని చేస్తున్నదని, అభివద్ధి చేసిన భూములలో లాభాలు వస్తే వాటిని తిరిగి గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. పుత్తూరు, నగరిలో పార్కుల అభివద్ధి చేపట్టామని, శ్రీకాళహస్తి స్వర్ణ ముఖి నది వద్ద ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని, చాలా చోట్ల కమ్యూనిటి హాల్ల నిర్మాణాలు, వివిధ అభివద్ధి పనులు, స్మశాన వాటికల నిర్మాణాలు నీటి సౌకర్యం వంటివి చేపడుతున్నామని వివరించారు. తుమ్మలగుంట వద్ద స్టేడియం నిర్మాణాలు, వాకింగ్ ట్రాక్ లు, సైకిల్ ట్రాక్ లు ఏర్పాటు చేసి త్వరలో ప్రారంభానికి సిద్దం చేస్తున్నామని వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 లోపు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్న భూముల వివరాలు తెలిపే విధంగా రెవెన్యు డివిజనల్ అధికారులు జాబితాను సిద్దం చేయాలని సూచించారు. ఈ సమీక్షలో తుడ వి.సి హరికష్ణ, సెక్రటరీ లక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు కనకనరసా రెడ్డి, రామారావు, కిరణ్ కుమార్, చంద్రముని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



చిన్నారి చార్వికను ఆదుకోండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మహిళా వసతి గహం నందు వంట మనిషిగా పనిచేస్తున్న ధనముని కుమార్తె చార్విక బ్రెయిన్ సంబంధిత సమస్యతో గత ఇరవై రోజులుగా తిరుపతి లోని వివిధ హాస్పిటల్స్ నందు చికిత్స పొందుతూ ఉంది. ప్రస్తుతం వేలూరు సిఎంసి హాస్పిటల్ నందు చికిత్స పొందుతోందని, వైద్య ఖర్చుల నిమిత్తం ప్రస్తుతం రోజుకి 25 వేల రూపాయలు ఖర్చు అవుతోందని, తల్లిదండ్రులు ఇప్పటికే తమ దగ్గర ఉన్నదంతా ఖర్చు చేసారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్ తెలిపారు. ఆ చిన్నారి చికిత్స కోసం విద్యార్థులుగా ప్రతి ఒక్కరూ స్పందించి అండగా నిలవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని అన్ని విభాగాల నందు తిరిగి విద్యార్థులు, సిబ్బందిని సహాయం అర్థించారు. ఇప్పటి వరకు ఫోన్ పే ద్వారా 27వేల రూపాయలు, నేరుగా 28వేల రూపాయలు సహాయం చేసారని, మానవతా దక్పథంతో సహకరించిన దాతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ కష్ణ కతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయంలోని హాస్టల్ ఎంప్లాయిస్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కూడా స్పందించి అండగా నిలవాలని కోరారు. దాతలు ఎవరైనా సహాయం చేయదలచుకున్నవారు చిన్నారి చార్విక తండ్రి ధనముని మొబైల్ నెంబర్ 90144 50260కు నేరుగా ఫోన్ పే ద్వారా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి, ఆఫీస్ బేరర్స్ అక్బర్, ఉరుకుందు, హరిత, నాయకులు పథ్వి, శివ, సునీల్, మౌనిక, కీర్తి, శిరీష, రవి, రాజశేఖర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన 'కట్టా' దంపతులు

ప్రజాశక్తి - నాయుడుపేట

తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి, ఆయన సతీమణి నాయుడుపేట జడ్పిటిసి కట్టా జ్యోతి రెడ్డిలు ఘనంగా సన్మానించారు. సచివాలయాల ఆకస్మిక తనిఖీ నిమిత్తం మంగళవారం నాయుడుపేట కు విచ్చేసిన కలెక్టర్ కె.వెంకటరమణ రెడ్డిని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వారు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా కట్టా దంపతులు నాయుడుపేట మండల అభివద్ధి పనులపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు. ఎంపీపీ కురగుండ్ల ధనలక్ష్మి, నాయుడుపేట మునిసిపల్ ఛైర్ పర్సన్ కటకం దీపిక, ఎఎంసి ఛైర్మన్ తంబిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, వైస్సార్సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి. సుబ్రమణ్యం రెడ్డి కలెక్టర్‌ను కలసి సన్మానించారు. సాయంత్రం కట్ట. సుధాకర్ రెడ్డి తిరుపతి వెళ్లి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలసి నియోజకవర్గం లోని సమస్యల గురించి వివరించి నియోజకవర్గ అభివద్ధి కోసం సహాయం చేయాలని కోరారు మంత్రి అందుకు తన వంతు సహకారం తప్పక అందిస్తానని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో, నాయుడుపేట తహసిల్దార్, రాజేంద్ర, ఎంపీడీవో శివప్రసాద్ పాల్గొన్నారు.



గ్యాడ్జెట్స్ పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రము విభాగము ఎన్ఎస్ఎస్ యూనిట్ 11 వారి ఆధ్వర్యంలో దొడ్డాపురం వీధిలోని ఎంసిహెచ్ స్కూల్లో ' అవేర్నెస్ ప్రోగ్రాం ఆన్ పర్సనాలిటీ డెవెలప్ మెంట్ ఆన్ యూజింగ్ గ్యాడ్జెట్స్ ' అనే అంశంపైన అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర లెక్చరర్ డాక్టర్ కే. రాణి మాట్లాడుతూ సాంకేతిక పరికరాలు వాడటం మన దైనందిన జీవితంలో భాగంగా మారిందన్నారు. జీవితంలో సాంకేతిక పరికరాలు ఎంతో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నాయని, ఆ పరికరాలు లేకుండా మన జీవితాన్ని ఊహించడం కష్టమవుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ ఎదుర్కొని విజయాలు సాధించడానికి మంచి వ్యక్తిత్వం చాలా అవసరమని, అందుకు మానసికంగా, శారీరకంగా దఢంగా ఉండాలని, అందుకోసం సాంకేతిక పరికరాలను సక్రమంగా ఉపయోగించడానికి అవకాశాలను అందిపుచ్చుకుని వారి జీవితంలో ఉన్నత స్థానాలకు అధిరోహించాలని అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.పద్మావతీ మాట్లాడుతూ సాంకేతిక పరికరాల యొక్క లాభనష్టాలను చిత్రపటాల ద్వారా వివరించారు. సాంకేతికతను అవసరానికి మించి వాడకూడదన్నారు. కొంత మంది వీటికి బానిసలుగా మారి గంటల తరబడి వాటితో ఉండడం వలన శారీరకంగా ఊబకాయులుగా మారుతున్నారని చెప్పారు. గ్యాడ్జెట్స్ కారణంగా మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, అందులో ఏదైనా అసౌకర్యం కలిగిన వెంటనే విసుగు చెందుతున్నారని మానసిక రుగ్మతలకు లోనవుతున్నారని అన్నారు. కొందరైతే ఒంటరితనానికి అలవాటు పడి నిజమైన ప్రపంచాన్ని మరచిపోతున్నారని చెప్పారు. గ్యాడ్జెట్లను ఎంతవరకూ అవసరమో అంతవరకే వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్ స్కూలు హెడ్ మాస్టర్ జి.రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయురాలు పద్మావతీ, మహిళా అధ్యయన కేంద్ర రిసెర్చి అసిస్టెంట్ ప్రీతి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.






భూ....సమస్యలు లేకుండా చూడండి

ప్రజాశక్తి - బాలాయపల్లి

మండలంలో పేద ప్రజలు సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి సమస్యలు ఉన్నాయని, అలాంటివి లేకుండా చూసుకోవాలని బాలా యపల్లి మాజీ సహకార సంఘం అధ్యక్షులు, మహిళా నాయకురాలు రాయి దేవిక చౌదరి బుధ వారం తాహసిల్దార్ అజ్మీతుల్లాఖాన్‌కు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు సాగు చేసుకున్న భూములను కొంతమంది ఆ భూములను పట్టాలు చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అటువంటి వారిపై ప్రత్యేక దష్టి పెట్టి న్యాయం చేయాలని కోరారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కోనేటి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని, జగనన్న కాలనీలను పూర్తి చేసేలా గృహసారథులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు బుధవారం మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయాల కన్వీనర్లకు, గహసారథులకు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. బిఎన్ కండ్రిగ మండలంలో 14 సచివాలయాలు ఉన్నాయని, ఒక్కో సచివాలయానికి ముగ్గురిని కన్వీనర్లుగా నియమించామన్నారు. మండల సచివాలయ కన్వీనర్ల అధ్యక్షులుగా జయచంద్రనాయుడును ఏకగ్రీవంగా ప్రకటించారు. శిక్షణ అనంతరం ప్రతిరోజూ ఉదయం సాయంత్రం సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేసి మళ్లీ 175 స్థానాలను గెలిపించి సిఎం జగన్మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బులక్ష్మి, జడ్పిటిసి ఆరణి ప్రతిమారెడ్డి, వైయస్సార్సీపి మండల నాయకులు గురునాథం. గోపాల్ రెడ్డి .అజయ్ రెడ్డి. గురవయ్య. హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో త్వరలోనే గృహప్రవేశాలు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్

జగనన్న కాలనీలో త్వరలోనే గృహప్రవేశాలు చేపట్టాలని, గహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఇందిరమ్మ సూచించారు. బుధవారం పుత్తూరు మండలం రామకష్ణాపురం పంచాయతీ సదాశివ ఎస్.టి కాలనీ సమీపంలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు బిల్లులు సకాలంలో వారి వారి వ్యక్తిగత ఖాతాలలో జమవుతున్నాయని, నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే జగనన్న కాలనీలో మౌలిక వస్తువుల ఏర్పాటుకు కషి చేస్తున్నామని, తాగునీరు, వీధులు, వీధి దీపాలు, మురుగు నీటి కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామకష్ణాపురం పంచాయతీలోని లబ్ధిదారులకు గుత్తేదారుడు దేవేందర్ రెడ్డి సహకరిస్తుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రామకష్ణాపురం సర్పంచ్ విరిత దేవేంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ముని నరేష్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనుదీప్, వైఎస్ఆర్సీపీ నాయకుడు దేవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



చంద్రబాబుతో భేటీకి 'సత్రవాడ' సిద్ధం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో అధికార పార్టీ వైసీపీకి ఎదురుగాలి వీస్తోంది. ఎన్నికలకు మరో ఏడాదికి పైగా కాలం ఉన్నా గాని అప్పుడే అధికార పార్టీ నుంచి ముఖ్య నాయకుల వలసలు ప్రారంభమై పోయాయి. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత సత్రవాడ మునిరామయ్య, ఆయన కుమారుడు వైసీపీ యువ నాయకుడు సత్రవాడ ప్రవీణ్ ఆ పార్టీని వీడనుండడమే ఇందుకు నిదర్శనం. ఇటీవల మాజీ మంత్రి బొజ్జల గోపాల కష్ణారెడ్డి సతీమణి సత్రవాడ కుటుంబంతో చర్చలు జరిపి సఫలమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి మంగళవారం మరోమారు మునిరామయ్య, ప్రవీణ్ లతో చర్చలు జరిపారు. బాబుతో భేటీకి వారిని ఒప్పించినట్లు సమాచారం. భేటీకి ముందే జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో పాల్గొనడానికి కూడా

ఫలించిన బొజ్జల సుధీర్ మంతనాలు

సత్రవాడను ఒప్పించినట్లు తెలిసింది. నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర త్వరలో శ్రీకాళహస్తి నియోజకవర్గం గుండా కొనసాగనున్న సంగతి తెలిసిందే. లోకేష్ పాదయాత్ర శ్రీకాళహస్తికి చేరే నాటికి సత్రవాడ మునిరామయ్య, ఆయన కుమారుడు సత్రవాడ ప్రవీణ్ తెలుగుదేశం పార్టీ గూటికి చేరే విధంగా ఆ పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నాయి. అంతేకాకుండా లోకేష్ పాదయాత్ర సందర్భంగా అధికారపార్టీపై గుర్రుగా ఉన్న మరికొందరు వైసీపీ నేతలను కూడా టిడిపిలోకి ఆహ్వానించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి బొజ్జల సుధీర్ మంతనాలు ఫలిస్తాయా? అధికార పార్టీ వైసిపికి భారీ దెబ్బ తగలనుందా? అన్నది ముందు ముందు చూడాలి మరి.

కోట అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - కోట

కోట పట్టణంలో ఆక్రమణలపై గత వారం రోజులుగా జరుగుతున్న రీ సర్వే రెండు రోజుల్లో పూర్తవుతుందని ఆర్డీవో కిరణ్‌కుమార్ తెలిపారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయన మాట్లాడుతూ కోట పట్టణంలో రోడ్లు గుంతలమయంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లకు ఇరువైపులా ఆర్ అండ్ బి స్థలాలు ఆక్రమణకు గురవడంతో ఆక్రమణదారులు డ్రైనేజికాల్వలను సైతం పూడ్చేసి ఎత్తయిన కట్టడాలు కట్టడం వల్ల రోడ్లపై పడే వర్షపునీరు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి, కోట ఆక్రమణలపై రీసర్వే చేయాలనే ఉద్దేశ్యంతో ముందుగా అఖిలపక్షం నేతల అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. ఆక్రమణలను తొలగించాలని నాయకులు, వ్యాపారులు ఏకగ్రీవంగా కోరారని చెప్పారు. డివిజనల్ సర్వేయర్ రఘురామరాజు సర్వే బృందంతో సర్వే ప్రారంభించారన్నారు. హద్దుల రాళ్లు లేకపోవడంతో కోట క్రాస్ రోడ్డు జాతీయ రహదారి వద్ద నుంచి కోట వరకూ సర్వే చేస్తున్నామని తెలిపారు. జాబితాను సిద్ధం చేసి అభ్యంతరాలను తెలుసుకుంటామన్నారు. త్వరలో జరిగే అఖిలపక్ష సమావేశానికి అన్ని పార్టీల నాయకులకు, వ్యాపారులకు ఆహ్వానాలు పంపామన్నారు. అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. నోటీసులు అందుకున్న ఆక్రమణదారులకు గడువు ఇవ్వడం జరుగుతుందని, అఖిలపక్ష సమావేశంలో అన్ని వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

పిచ్చాటూరు క్లస్టర్ ఇంచార్జ్ డి.ఇళంగోవన్ రెడ్డి


ప్రజాశక్తి - పిచ్చాటూరు

టీడీపీ పార్టీ నూతన క్లస్టర్ ఇంచార్జిగా డి.ఇళంగోవన్ రెడ్డిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చంనాయుడు పత్రిక ప్రకటన విడుదల చేసారు. పిచ్చాటూరు నూతన క్లస్టర్ ఇంచార్జి డి.ఇళంగోవన్ రెడ్డి నియామకం ప్రకటన రావడంతో స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా పిచ్చాటూరు నూతన క్లస్టర్ ఇంచార్జి డి.ఇళంగోవన్ రెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జి నియామకం కోసం సహకరించిన పార్టీ పెద్దలకు కతజ్ఞతలు తెలిపారు. టీడీపీ పార్టీ పూర్వవైభవానికి అహర్నిశలు కషి చేస్తానని చెప్పారు. నూతన క్లస్టర్ ఇంచార్జి డి.ఇళంగోవన్ రెడ్డి ని టిడిపి నాయకులు డి. పద్మారాజు, వాసు, రవి, భర్త రెడ్డి, మణి, కార్యకర్తలు పలువురు అభినందనలు తెలిపారు.

విద్యాశాఖ మంత్రిని కలిసిన 'అప్పస్మా'

ప్రజాశక్తి - క్యాంపస్

విజయవాడలోని విద్యాశాఖ మంత్రి కార్యాలయము నందు మంత్రి బొత్స సత్యనారాయణను అప్పస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ. రామచంద్ర రెడ్డి, అప్పస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు డైరెక్టర్ పీ.చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి చర్చించారు. వాటిలో ముఖ్యమైనవి స్కూల్ రికగ్నిజేషన్ రెన్యువల్ గడువు పొడిగింపు, ట్రేడ్ లైసెన్స్ ఫీజు నుంచి మినహాయింపు, ట్రిపుల్ ఐటీలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు సమాన అవకాశాలు, 10వ తరగతి పరీక్ష



కేంద్రాల్లో సిసి టివి కెమెరాల ద్వారా పర్యవేక్షణ, స్ట్రక్చరల్ సౌండ్నెస్ సర్టిఫికెట్, ఫైర్ సర్వీస్ సర్టిఫికెట్, విద్యా సంస్థలకు ఆర్టీఇ యాక్ట్ నుంచి మినహాయింపు గురించి చర్చించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు

ఏకాంబర కుప్పం విద్యార్థి

ప్రజాశక్తి-నగరి: జాతీయస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ ఏకాంబర కుప్పం విద్యార్థిని ఎస్ఎస్ బృందా ఎంపికయ్యారు. నంద్యాల జిల్లా నంద్యాలలోని శ్రీగురు రాజా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో జరిగిన 66వ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో ఎస్ఎస్.బృందా, సిబి.సుకన్య, విఎం.కావ్య, వి.రాకేష్ చిత్తూరు జిల్లా జట్టు తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బాలికల జట్టు మూడో స్థానాన్ని, బాలురుల జట్టు రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈపోటీలలో పాల్గొన్న ఎస్‌-ఎస్.బృందా ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైనదని ప్రధానోపాధ్యాయులు ఏవెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఎస్ఎంసి చైర్మన్ వేంధా, పిడీలు మణి, కార్తీక్ ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

పిహెచ్‌సిల్లో అన్ని రకాల పరీక్షలు చేయాలి



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న టిబి అధికారి డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- యాదమరి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇన్‌ఛార్జి టిబి అధికారి డాక్టర్ రవిరాజు వైద్యులను ఆదేశించారు. బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్‌లలో రోగులకు తప్పనిసరిగా గల్ల పరీక్ష కూడా చేయాలని టీబీ వ్యాధి నిర్ధారణకు వారు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి శ్రమతో కూడుకొని వచ్చేలా చేయరాదని అన్నారు. ఐఎల్ఆర్‌లను పరిశీలించారు. వ్యాధినిరోధక టీకాలు కార్యక్రమాన్ని వందశాతం పూర్తిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సూపర్వైజర్ స్టాప్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాన్ని ప్రతినిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్‌నాయక్, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ఉన్నారు.

చెరకు ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం చెరకు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు బుధవారం సాయంత్రం ఓవర్ లోడ్‌తో చెరకు ట్రాక్టర్ మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49కొత్తపల్లి మిట్ట వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారి పాలఫ్యాక్టరీ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఆ సమయంలో ఎలాంటి వాహనాల రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి

కలెక్టర్ ఎం. హరినారాయణన్



ప్రజాశక్తి- బంగారుపాళ్యం : జగనన్న కాలనీల్లో పూర్తి అయిన గృహాలకు నివాసాలు ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. బుధవారం మండలంలోని పాలేరు సచివాలయం పరిధిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన జగనన్న కాలనీలకు పనులు వేగవంతం చేయాలని, హైవేకి దగ్గరలో ఉన్న లేఅవుట్‌కు ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు వారి ఇళ్లలో నివాసం ఉండేలా చూడాలన్నారు. అలాగే వివిధ స్థాయిలలో ఉన్న గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే విషయంలో మండలస్థాయి అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. పాలేరు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో హౌసింగ్ లేఅవుట్‌లో మొత్తం 87 గృహాలు మంజూరు కాగా అందులో 10 ఇళ్లు పూర్తి చేయగా బిబిఎల్ 3, బిఎల్ 34, ఆర్ఎల్ 25, ఆర్‌సి 15 గృహాలు ఉన్నాయని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గృహాల్లోకి చేరేందుకు సిద్ధంగా చేయాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పలమనేరు ఆర్‌డిఓ శివయ్య, తహశీల్దార్ బెన్‌రాజ్, ఎంపిడిఓ హరిప్రసాద్ రెడ్డి, హౌసింగ్ ఏఈ గుణశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్

స్పందన అర్జీలు 24 గంటల్లో అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి సోమవారం జిల్లా, మండల, గ్రామ సచివాలయాలలో నిర్వహించే స్పందనలో కార్యక్రమంలో వచ్చిన అర్జీలను 24 గంటల్లోగా అప్లోడ్ చేయాలని పంచాయతీరాజ్, గ్రామ సచివాలయాల కార్యదర్శి భవానిప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గ్రామ సచివాలయాల కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల స్పందన ఆడిట్ టీమ్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు కలెక్టరేట్ నుండి డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జెడ్పి సిఈఓ ప్రభాకర్‌రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా, మండల, గ్రామ సచివాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించి స్పందన కార్యక్రమంలో ప్రజలు సమస్యలకు సంబంధించి అందజేసిన అర్జీలను 24 గంటల్లోగా జిల్లా ఆడిట్ టీం అప్లోడ్ చేయాలని ఆదేశించారు. డిఆర్ఓ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఫిర్యాదుల అర్జీలకు ఎండార్స్మెంట్ వేసి సంబంధిత శాఖలకు 24 గంటలోగా పంపించాలని, మళ్లీ రీఓపెన్ కాకుండా చూడాలని, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 58 ఫిర్యాదులను ఆడిట్ చేసి సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. చిత్తూరు కలెక్టరేట్ నుండి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవాని, డిఎల్‌డిఓ రవికుమార్, ఈఓఆర్డీ కె.సుశీల, మెడికల్ ఆఫీసర్ శిరీష, జిల్లా స్పందన ఆడిట్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్



లోకేష్ ను విమర్శించే స్థాయి వైసిపికి లేదు

ప్రజాశక్తి- రామకుప్పం: కుప్పం నియోజకవర్గంలో వైసీపీకి చెందిన కురుబ కులస్తులకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లను విమర్శించే అర్హత, స్థాయి వారికి లేదని టిడిపి నేతలు ధ్వజమెత్తారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో కురుబ నేతలు మాట్లాడారు. ఇటీవల నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కురుబ కులస్తులకు కమ్యూనిటీ భవనం, చేనేత కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని మాట్లాడారు. దీంతో వైసిపి నేతలు లోకేష్ మీద ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు. రామకుప్పం మండలంలో ఓ నేత... గతంలో నియోజకవర్గంలో కురుబ కులస్తులను 40వేల మంది ఉన్నారని గుర్తించి ఆయనకు ఎంపీపీ, జడ్పిటిసిగా అవకాశం కల్పించాలన్నారు. కులాన్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబు వద్ద ఆర్థిక సాయం పొంది... పార్టీకి ద్రోహం చేసి వైసీపీలో చేరారన్నారు. ఎంపీపీ, జెడ్పిటిసిగా ఉన్నప్పుడు కురుబ కులస్తులకు ఏ ఒక్క అభివద్ధి చేయలేదన్నారు. ఆయన పార్టీ వీడిన తర్వాత బీసీ కార్పొరేషన్ రుణాలు, గొర్రెల పెంపకం రుణాలు, కురుబ కమ్యూనిటీ స్థలం, నిధులు సాధించామన్నారు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ అధినేతలపై అవాకులు చవాకులు పేలితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గంట్లప్ప గౌడు, రామచంద్ర, రాజగోపాల్, విశ్వనాథ్, మోహన్ ,బాలకష్ణ ,వేలు, కష్ణప్ప, మునెప్ప, వేణు, కుమార్, నాగరాజు, రామచంద్ర పాల్గొన్నారు.



వేగంగా అభయ్ యాప్ సర్వే...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆరోగ్యశ్రీ, ప్రభుత్వ వైద్యసర్వీసుల సేవలకు సంబంధించి అభయ్ యాప్ సర్వే వేగంగా పూర్తిచేయాలని డిప్యూటీ ఆరోగ్యశాఖ అధికారి హరినాథ్‌రెడ్డి ఏఎన్ఎంలను ఆదేశించారు. బుధవారం నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ లోకేష్‌తో కలిసి నగరంలోని సత్యనారాయణపురం, మురుకంబట్టు, కాజూరు అర్బన్ ఆరోగ్య కేంద్రాలను, దొడ్డిపల్లి, సాంబయ్యకండిగ వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వైద్యసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఏఎన్ఎంలు అభయ్ యాప్ సర్వేను వేగంగా పూర్తి చేయించాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందుకున్న లబ్ధిదారుల అభిప్రాయాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. 'క్లాప్' కార్యక్రమాల అమలు, యూజర్ ఛార్జీలపై ఎంహెచ్ఓ లోకేష్ సమీక్షించారు. కార్యక్రమంలో ఏఎస్వో నరసింహ, వైద్యాధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నిర్దేశించుకున్న గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించేందుకు సమన్వయంతో కషిచేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కమిషనర్ అనుప్పల్లి హౌసింగ్ కాలనీల్లో పర్యటించారు. లేఅవుట్‌లో జరుగుతున్న నిర్మాణాలు ఏయే దశల్లో ఉన్నాయి, మార్చి 15 నాటికి పూర్తి చేయాల్సిన నిర్మాణాలపై అమినిటీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిఎల్ స్టేజిలో ఉన్న నిర్మాణాలను వేగవంతం చేయాలని, సమయం దగ్గర పడుతున్నందున పనులు నిరంతరాయంగా జరిగేలా చూడాలన్నారు. నిత్యం లబ్ధిదారులు, మేస్త్రీలలో సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయించాలన్నారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంఇఓ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- పులిచెర్ల: విద్యాభివద్ధికి ఎంఇఓ సిద్ధరామయ్య అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ తెలిపారు. పులిచెర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం ఎంఇఓ సిద్ధరామయ్యకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ ఎంఇఓగా సిద్ధరామయ్య జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకోవడం మండలానికి గర్వకారణమన్నారు. ప్రభుత్వబడులను బలోపేతం చేయడంలో ఎంఇఓ నిస్వార్థసేవలు అందిస్తున్నారని, తల్లిదండ్రుల మన్ననలు సొంతం చేసుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఎంఇఓను పూలమాల, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓను సత్కరిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ప్రమాదాలకు నిలయంగా ఆర్ అండ్ బి రోడ్లు



ప్రజాశక్తి - కార్వేటినగరం: ఆర్ అండ్‌బి అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు ప్రమాదాలకు నిలయంగా రోడ్లు మారాయని ప్రజలు వాపోతున్నారు. కార్వేటినగరం సమీపంలోని చిన్నకనుమ, పెద్ద కనుమ వద్ద కనీసం ప్రమాద సూచికబోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. గత రెండు నెలల వ్యవధిలోనే మూడు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, అందులో ఒక్కరూ ప్రాణాలు కోల్పోయారని ప్రజలు చెబుతున్నారు. దీనికి తోడుగా అటవీశాఖ కార్యాలయం సమీపంలో రోడ్లపై మట్టిదిబ్బలను వేయడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, అదే ప్రాంతంలో రోడ్డు నిర్మాణం సరిగా చేపట్టకపోవడంతో ఎదురెదురుగా వాహనాలు పక్కకు వెళ్లలేక డ్రైవర్లకు ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు నిర్లక్ష్యం వీడి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రమాద సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వేసిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్సీ, ఎస్టీలకు

శ్మశాన స్థలాల కేటాయింపు



ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలో ఎస్సీ, ఎస్టీలకు శ్మశాన వాటికలు కేటాయించి అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైసిపి నాయకులు తమ్మిరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఎస్సీ,ఎస్టీ జనభా ఎక్కువగా ఉండి శ్మశాన వాటికలు లేని ప్రాంతాలలో భూకేటాయింపులు జరపడానికి స్థానిక అధికారులు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బుధవారం రాజుపల్లి పంచాయతీలో ఎస్సీలకు కేటాయించిన 60సెంట్ల భూమి కేటాయించారు. వారు మాట్లాడుతూ మండలంలో చాలా ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీలకు సరైన శ్మశాన వాటికలు లేక కర్మకాండ కార్యక్రమాలు చేసుకోవడానికి వారికున్న చాలీచాలని భూమిలో వేసుకుంటూ చాలా సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ చొరవతో ఎస్సీ,ఎస్టీ ఆవాశాలలో స్మశానవాటికలు ఏర్పాటు చేయడానికి మండలంలో 49 స్మశాన వాటికలకు రెవెన్యూ అధికారులు భూమిని గుర్తించినట్లు తెలిపారు. ఎంపీటీసీ క్రిష్ణప్ప, రెవెన్యూ అధికారి నాగరాజ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, అంజని దేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

3న డయల్ యువర్ ఈవో

ప్రజాశక్తి- తిరుమల:

డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఫిబ్రవరి 3వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తిఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత

ఒక్క బాల్య వివాహం కూడా జరగరాదు : కలెక్టర్
బ్రహ్మోత్సాల విజయవంతానికి సమన్వయంతో కృషి చేద్దాం..: ఆలయ ఛైర్మన్
బ్రహ్మోత్సాలల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు: ఎస్పీ

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో:

సామాన్య భక్తులకు ప్రాధాన్యతగా మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణం, గిరిప్రదక్షిణ రోజుల్లో భక్తులు అధికంగా రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆయన ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలలో వివిధ అవసరాలను వివరించి అధికారులకు ప్రత్యేక సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఆలయ స్వామినాథ్ గురుకుల్ ఆలయ సాంప్రదాయాలను వివరించారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు త్రినేత్ర అతిథి గృహంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 2023 నిర్వహణపై జిల్లా కలెక్టర్, ఎస్పి పరమేశ్వర రెడ్డి, ఆలయ ఛైర్మన్, ఈఓ సాగర్‌బాబు, ఆర్డీఓ కనకనరసారెడ్డి, పాలక మండలి సభ్యులతో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, పడ్డ ఇబ్బందులు గుర్తించి వాటిని అధిగమించి ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మునిసిపల్, పంచాయితీ రాజ్ శాఖలు సమన్వయంతో పూర్తిస్థాయిలో నగరం, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు, దోమల నివారణకు



శ్రీకాళహస్తి గుడిలో పర్యటిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్‌శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత, పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలన్నారు. ప్రతిచోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలిగితే భక్తులకు సమాచారం పూర్తిగా తెలుస్తుంది. అన్నదానం వంటివి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు కావాలన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్, పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. బాల్యవివాహాలు జరగకుండా ఐసిడిఎస్, పోలీస్ ప్రత్యేకదృష్టి పెట్టాలని అన్నారు. ఈ నెల 18న లింగోద్భవం, మహాశివరాత్రి ప్రత్యేక బందోబస్తు, భద్రత ముఖ్యమని అన్నారు. మెడికల్ క్యాంపులు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. ఆర్‌టిసి బస్సులు భక్తుల సౌకర్యం సరిపడా ఉండాలి, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వుండాలి, విద్యుత్ అంతరాయం కలగరాదు అన్నారు. కమాండ్ కంట్రోల్‌లో అన్ని శాఖల అధికారులు వుంటే సమస్య వచ్చిన వెంటనే పరిష్కారానికి అవకాశం వుంటుందని అన్నారు. ఫైర్ అధికారులు దేవాలయంలో అన్ని పరికరాలు సర్టిఫై చేయాలన్నారు. జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ జరగాలని ఆలయ సిబ్బంది, అధికారులకు గుర్తింపు పాసులు వుండాలి, లేకుంటే అనుమతి వుండదని, నిర్దేశించిన సమయాల్లో ప్రోటోకాల్ దర్శనాలు అనుమతి వుంటుందని అన్నారు. కమాండ్ కంట్రోల్, అవసరమున్న చోటల్లా సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళా పోలీస్ సహకారంతో బాల్యవివాహాలు జరగకుండా చూడాలని అన్నారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు , ఆలయ అధికారులు పాల్గొన్నారు.

క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా వేలూరు

విఐటి ప్రారంభోత్సవాల్లో సిఎం ఎంకే స్టాలిన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



పరిశోధన రంగంలో విద్యకు పెద్దపీట వేస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వెల్లడించారు. వేలూరును క్యాపిటల్ ఆఫ్ రీసెర్చ్ స్టడీస్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. వేలూరులోని విఐటి యూనివర్సిటీ ప్రాంగణంలో మాజీ సిఎం కరుణానిధి హాస్టల్ బ్లాక్, పెరల్ రీసెర్చ్ పార్క్‌ను స్టాలిన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి విఐటి సహకారం అవసరమని అన్నారు. విఐటి దేశవ్యాప్తంగానే కాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో ప్రసిద్ధి చెందిన సంస్థ మాజీ సీఎం కరుణానిధి పేరు పెట్టడం గొప్ప విషయమని చెప్పారు. కరుణానిధి కొడుకుగా విఐటికి ధన్యవాదాలు తెలిపారు. తన తండ్రి తో విశ్వనాథన్ కు చిరకాల బంధం ఉందని అన్నారు. 26ఏళ్ల వయస్సులో పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన వ్యక్తి విశ్వనాథన్ అని స్టాలిన్ కొనియాడారు. 180మందితో ప్రారంభించి 80వేల మందికి చదువుకునే అవకాశం వి ఐ టి యూనివర్సిటీ కలిపిస్తోందని ఆయన కొనియాడారు. పుట్టిన పిల్లలకు తమిళ్ పేర్లు పెట్లాలనేది తన తండ్రి కోరికని, ఆయన కోరికను ఆచరించాలని స్టాలిన్ కోరారు. విద్యా సముపార్జన ను ఎవరు దొచుకోలేరని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి తమిళనాడుకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. కాగా విఐటి ఛాన్సలర్ విశ్వనాథన్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీకి వచ్చిన మొదటి ముఖ్యమంత్రి కరుణానిధి అయితే రెండో ముఖ్యమంత్రి స్టాలిన్ అని అన్నారు. 1958లో మొదటి సారి కరుణానిధినీ కలుసుకున్నానని.. తరువాత రాజకీయంగా కొంత దూరం ప్రయాణించినట్లు చెప్పారు. జై ఆంధ్ర ఉద్యమం లో తాను పాల్గొన్నట్లు గుర్తు చేసుకున్నారు. ప్రధానమంత్రి ఇందిరగాంధీ ఆదేశాల మేరకు ఉద్యమానికి తనకు సంబంధం లేదని లేఖ రాశారని అన్నారు. అయితే కరుణానిధి తనను వ్యక్తిగతంగా పిలిచి సముదాయించారని ఆయన తెలిపారు. విఐటి అభ్యున్నతిలో కరుణానిధి పాత్ర ఘననీయమని ఆయన కొనియాడారు. మంత్రులు దురైమురుగన్, పొన్నముడి, గాంధీ, విఐటి వైస్ ప్రెసిడెంట్‌లు శంకర్ విశ్వనాథన్, శేఖర్ విశ్వనాథన్, జివి సెల్వం, వైస్‌ఛాన్సలర్ రాంబాబు కొడాలి, ప్రోవైఎస్ ఛాన్సలర్ పార్థసారథి, మల్లిక్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లండి

ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రజాశక్తి- యాదమరి: సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. బుధవారం కొటాల గ్రామపంచాయతీలోని కట్టకింద ఊరు గ్రామంలో ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామసచివాలయ పరిధిలోని వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన వారికి అందించాలన్నారు. గ్రామస్తులు పెన్షన్, జగనన్న ఇల్లు కావాలని ఎమ్మెల్యే దష్టి తీసుకెళ్లారు. కట్టకుందూరు గ్రామస్తులు దారి సౌకర్యం కల్పించాలని, 20 సంవత్సరాలుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న ఏమాత్రం ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే రోడ్డు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికీ



పక్కా ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ధనంజయరెడ్డి, సురేష్, హరినారాయణ రెడ్డి, రవీంద్ర, కోనాపల్లి మనోహర్, మనోహర్‌రెడ్డి, సర్పంచులు నదియా, సురేష్, తహశీల్దార్ చిట్టిబాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, ఏఈలు గుర్రప్ప, జయచంద్రారెడ్డి, నవీన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్

కారు ఢీకొని. వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథలు మేరకు వివరాలిలా ఉన్నాయి. పుత్తూరు మున్సిపాలిటీ రెండో వార్డు తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎం మణి బాల రెడ్డి. పున్నమి హొటల్ సర్కిల్ వద్ద మధ్యాహ్నం 2:45 గంటల సమీపంలోని తిమ్మాపురం నుంచి పనిమీద పుత్తూరు టౌన్ కు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తిరుపతి నుంచి చెన్నై వెళ్తున్న కారు ఆయనను ఢీకొనడంతో. తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే సానికులు. 108కు ఫోన్ చేయగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం 108 ద్వారా పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు చికిత్స నిమిత్తం. అక్కడినుండి తలకి దెబ్బ తగలడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ హాస్పిటల్ డాక్టరు రఫర్ చేశారు.

భూ రక్ష కాదు.. జగన్ రెడ్డి భూ భక్ష...

**భూముల రీసర్వే పేరుతో భారీ స్కామ్..
టిడిపి గెలిచిన వెంటనే
జగన్ దోచుకున్న
భూమి తిరిగి ప్రజలకి ఇస్తాం
6వ రోజు యువగళం
పాదయాత్రలో నారా లోకేష్**

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి, పలమనేరు: చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలోని ఇల్లూరు గ్రామం నుంచి బుధవారం ఉదయం 6వ రోజు యువగళం పాదయాత్రను నారా లోకేష్ ప్రారంభించారు. మొదట విద్యార్థులతో కొంత సేపు ముచ్చట్టించారు. అనంతరం మండలంలోని సాకేఊరులో చెరకు రైతు వెంకటరమణతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు లోకేష్‌తో మాట్లాడుతూ తనకు ఒకటిన్నర ఎకరం పొలం ఉందని చెరకు పండించి నష్టపోతున్నామని, కనీసం పెట్టుబడి రావడం లేదని, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులు పడుతున్నామని, బెల్లం గానుగను చూపించి సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర లేక రైతులు పడుతున్న ఇబ్బందులు తనకు తెలుసు అని, వైఎస్సార్‌సిపి ది రైతువ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెరకు రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తామన్నారు. అంతేకాకుండా నకిలీ విత్తనాలు, ఎరువులు, నకిలీ పురుగుల మందు కారణంగా రైతులు నష్టపోతున్నారని టిడిపి వచ్చిన వెంటనే రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బేలుపల్లి క్రాస్ సమీపంలో వాల్మీకులతో సమావేశమయ్యారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వాల్మీకులకు వెన్నుపోటు పొడిచిందన్నారు. 22 మంది ఎంపిలు ఉన్నా ఎక్కడా వాల్మీకుల గురించి ప్రస్తావించలేదని విమర్శించారు. చంద్రబాబు 2017లో శాసనసభలో వాల్మీకులను ఎస్టీలో చేర్చి పథకాలు అందించేందుకు చర్యలు చేపట్టారని కానీ వైసిపి ప్రభుత్వం వాల్మీకి సోదరులకు అన్యాయం చేసిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాల్మీకి సోదరులను ఎస్టీలో చేర్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.


భవన నిర్మాణాల్లో ఉపయోగిస్తున్న ఇసుకను పరిశీలిస్తున్న నారా లోకేష్

వృద్ధురాలితో ఆత్మీయంగా మాట్లాడుతూ..


పలమనేరు రూరల్ మండలం నక్కపల్లి గ్రామంలో వైసిపి ప్రభుత్వం తలపెట్టిన భూముల రీసర్వే సరిహద్దు రాళ్ళను నారా లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు లోకేష్‌తో మాట్లాడారు. భూసర్వే తరువాత భూమి తక్కువ చేసి చూపిస్తున్నారు. బలవంతంగా పాస్‌బుక్ చేతిలో పెడుతున్నారని, ఏమైనా సమస్య ఉంటే అర్జీలు ఇవ్వండి అని చెప్పి వెళ్లిపోతున్నారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న భూమి ఎలా తగ్గుతుందని, అధికారుల చుట్టూ తిరిగే ఆర్థిక స్తోమత తమ లేదు అంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూముల రీసర్వే పేరుతో భారీ స్కాం జరుగుతుందని, మీ భూములు జగన్ రెడ్డి కొట్టేస్తున్నాడని, అది భూరక్ష కాదు జగన్ రెడ్డి భూ భక్ష అన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించుకున్న భూమిని డ్రోన్‌సర్వే పేరుతో వైసిపి ప్రభుత్వం దోచుకోవాలని చూస్తుందన్నారు. భూమి తగ్గిందని చెప్పి అధికారుల చుట్టూ తిరగమనడం దారుణమన్నారు. టిడిపి గెలిచిన వెంటనే జగన్ ప్రజల నుండి దోచుకున్న భూమి తిరిగి ప్రజలకి ఇస్తామన్నారు.

కొలమాసనపల్లిలో మహిళలతో నారా లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. జగన్‌రెడ్డి మాయమాటలతో మహిళల్ని మోసం చేశారని అన్నారు. 45 సంవత్సరాలు వయస్సు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్లు ఇస్తామని చెప్పి ఇచ్చాడా.. అని ప్రశ్నించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికే పరిమితం చేశాడని, సంపూర్ణ మద్య నిషేధం అని చెప్పి కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలు బలిగొంటున్నారని అన్నారు. కల్తీ మద్యాన్ని జగన్ బినామీలే తయారుచేస్తున్నారని, జగన్ ప్రభుత్వం తయారు చేసే మద్యాన్ని ల్యాబ్‌లో టెస్ట్ చేస్తే అది పూర్తిగా విషతుల్యమని రిపోర్టులు వచ్చాయని, ఏపీలో అమ్మే పురుగుల మందులు పనిచేయడం లేదని, మద్యం మాత్రం పురుగుల మందుల్లా పనిచేస్తున్నాయని ఎద్దేవా చేశారు. దిశ చట్టంతో మహిళలపై దాడులు, అత్యాచారాలు చేస్తే 21 రోజుల్లో ఉరిశిక్ష వేయిస్తానని అన్నాడని అసలు ఆ చట్టమే లేదు.. కానీ దిశ స్కూటర్లు, పోలీసు స్టేషన్లు పెట్టారన్నారు. 2019ఎన్నికల్లో నోటికొచ్చిన విధంగా హామీలిచ్చి, ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి... తాడేపల్లి ప్యాలెస్‌లో దాక్కున్నాడని అన్నారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తాడన్నారు. చంద్రబాబు రూ.20వేల కోట్లు పసుపు కుంకుమ కింద ఇచ్చారని, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, పండుగ కానుకలు ఇచ్చామని, నేడు అవేవీ లేవని అన్నారు. ఎన్నికల ముందు పెంచుతూ పోతానని చెప్పి... అధికారంలోకి వచ్చాక ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలపై పన్నులు పెంచడంతో నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. ఏపీకి, కర్నాటకకి ఒక్క లీటర్‌పై ధర రూ.11లు తేడా ఉందన్నారు. నిత్యావసరాల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాలంటే, డ్వాక్రా సంఘాలు అభివద్ధి చెందాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులను సరిచేసి, నిత్యావసర ధరలు తగ్గించడానికి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పలమనేరు మండలం బేలుపల్లె క్రాస్ వద్ద పని చేసుకుంటున్న భవన నిర్మాణ కార్మికులను నారా లోకేష్ పలకరించారు. పాత ఉచిత ఇసుక విధానం తీసుకొస్తామని తెలిపారు. ఆఖరికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న నిధులు కూడా వైసిపి ప్రభుత్వం పక్క దారి పట్టించారని విర్శించారు. వైసిపి నాయకులు ఇసుక అక్రమరవాణా ద్వారా వేల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని అన్నారు.

వెదురుకుప్పం: పలమనేరు నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్రలో వెదురుకుప్పంకు చెందిన క్లస్టర్ ఇన్‌ఛార్జి పి.మోహన్ మురళి నారాలోకేష్, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డితో కలిసి బుధవారం పాల్గొన్నారు.

ధరలు తగ్గాలంటే టీడీపీ గెలవాలి: గాలి భానుప్రకాష్

నగరి: వైసీపీ పాలనలో ప్రజలను ఇబ్బంది పెడుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలు, పన్నులు తగ్గాలంటే తెలుగుదేశం గెలవాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో తమ కష్టాలు చెప్తున్న ప్రజలకు నారా లోకేష్ భరోసా ఇస్తూ తెలుగుదేశంను గెలిపించాలని పిలుపునిచ్చారు.

కొడుకు దూరమైతే టిడిపిచేయూత అందించింది

పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె మండలం కొలమసనపల్లె గ్రామానికి చెందిన ఎన్.సుబ్రహ్మణ్యం రెడ్డి, సరసమ్మ దంపతుల కుమారుడు శ్రీనాథ్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈ కష్టకాలంలో టిడిపి తమ కుటుంబానికి అండగా నిలిచిందని, చేయూతని అందించిందని సుబ్రహ్మణ్యం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



సింగల్ విండో అధ్యక్షులుగా ఓబుల్ రెడ్డి



ప్రజాశక్తి- పెద్దపంజాణి: పెద్దపంజాణి మండల సింగల్‌విండో అధ్యక్షులుగా ఓబుల్ రెడ్డి నియామకపత్రం అందుకున్నట్లు మండల కన్వీనర్ బాగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా స్థానిక సింగల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులుగా ఎన్నికైన ఓబుల్ రెడ్డి (సంపల్లె బాబు) మాట్లాడుతూ సింగల్ విండో అధ్యక్షులుగా తనని నియమించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు కతజ్ఞతలు తెలియజేశారు. మండల ప్రజాప్రతినిధులు, రైతులు సింగల్ విండో అభివద్ధికి సహకారం సూచనలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో త్వరలో అధ్యక్షులుగా ప్రమాణస్వీకార కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీడి బాబు, సర్పంచ్ మురళి, జాఫర్, కష్ణారెడ్డి, రెడ్డిబాష, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వైసిపి శ్రేణులపై బురద జల్లేందుకే...


మొగసాల కృష్ణమూర్తి



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: గుర్తుతెలీని వ్యక్తులు వాళ్ల బ్యానర్లను వాళ్లే చింపుకుంటున్నారని వైసిపి రాష్ట్ర నాయకులు మొగసాల కృష్ణిమూర్తి విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నెగటివ్ పబ్లిసిటీ చేస్తున్నారంటూ టిడిపి నాయకులపై మండిపడ్డారు. లోకేష్ పాదయాత్రలో వందల్లో కూడా ప్రజలు లేరని అన్నారు. జగన్‌రెడ్డి పాదయాత్రకు వచ్చినంత జనం లోకేష్ పాదయాత్రకు వస్తారనుకోవడం టిడిపి భ్రమ అన్నారు. గొడవలు సృష్టించి వైసిపి శ్రేణులపై మళ్లించి ప్రజల్లో మార్కుల కోసం టిడిపి ప్రాకులాడుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కాపీ కొట్టడానికి పాదయాత్ర చేస్తున్నారని, మండలంలోని టిడిపి శ్రేణులు వైఎస్సార్‌సీపీ సేనలపై బురదచల్లే కార్యాక్రమాలు చేస్తున్నారని అన్నారు.

ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ సప్తగిరి గ్రామీణ బ్యాంక్, అనందరాఠి ఇన్సూరెన్స్ బ్రోకర్స్, ఎండి ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ వారు సంయుక్తంగా బుధవారం ఉచిత వైద్యశిబిరంను బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్ ఆవిష్కరించారు. చిత్తూరు, తిరుపతి నగరాలలోని ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో బ్యాంకు ఖాతాదారులకు, సిబ్బందికి, ఇతర వర్గాల వారికి ఉచిత రక్తపరీక్షలు, ఈసీజీ, కంటి, దంత పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జనరల్ మేనేజర్ బికె.రవిశంకర్, వినీత్‌సింగ్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీని జయప్రదం చేయండి : సిఐటియు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 5వ తేదీన చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం పురపాలక కార్యా లయంలో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేస్తోందన్నారు. నిర్బంధాల ద్వారా ఉద్యమాల అణచివేతకు ప్రయ త్నిస్తున్నారని పేర్కొన్నారు. మతోన్మాద బిజెపి నుండి దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు ఓబయ్య, లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి- కలకడ: మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లి సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని జిఎస్‌డబ్ల్యుఎస్ జిల్లా ఇన్‌ఛార్జ్ మనోహరరాజు, తహశీల్దార్ రాము, ఎంపిడిఒ సిహెచ్. నారాయణలు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమకున్న ఆధార్ కార్డులో చిరునామాలు, ఫోటోలు మార్చుకునేందుకు ఆధార్‌కార్డు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగల్‌విండోచైర్మన్ కమలాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నందిని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-కలకడ: కుష్టువ్యాధి అరికట్టడం మనందరి బాధ్యతని వైద్యాధికారి ఎం.వి.కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలోని పాపిరెడ్డిగారిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యా ధికారి మాట్లాడుతూ చర్మముపై స్పర్శలేని రాగిరంగు కలిగిన మచ్చలను కుష్టు వ్యాధిగా గుర్తించవచ్చని అన్నారు. చర్మంపై బోడిపెలు, పొడిబారిన చర్మము కలిగి గట్టిగా ఉంటుందని తెలిపారు. అరికాళ్ళలో పుండ్లు, కండరాళ్ల బలహీనత, కను బొమ్మలు పాక్షికంగా దెబ్బతినడం, పక్షవాతం కూడా వస్తోందన్నారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసులురెడ్డి, ఎంపిహెచ్ఇఒ జయరామ య్య, పిహెచ్ఎన్ సుబ్బరత్న, ఎఎన్ఎం వాణి, ఆశ వర్కర్ రమణమ్మ, రేష్మ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'అదాని' అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరపాలి

దేశ ప్రజల ఆస్తులు కార్పొరేట్ కంపెనీలు స్వాహా
సిపిఎం జిల్లా విస్తృత సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపె నీలకు తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం కంక ణం కట్టుకుందని, అదాని గ్రూప్ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ తెలిపారు. బుధవారం సిపి ఎం జిల్లా కార్యాలయంలో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు విపరీ తంగా పెరిగి పోతుం డడంతో ప్రజల జీవనోపాధిపై నిరంతరం దాడులు కొనసాగుతున్నాయని తెలిపారు. వీటికి వ్యతిరే కంగా ఈనెల 22 నుంచి 28 వరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు పేర్కొ న్నారు. 40 శాతానికి పైగా ప్రజల సంపదంతా కేవలం ఒక్క శాతం మంది దగ్గర పోగు పడిందని చెప్పారు. శతకోటీశ్వరుల సంఖ్య 102 నుంచి 166కు చేరిందని తెలిపారు. ఉపాధి అవకా శాలు సృష్టించే మౌలిక వసతులపై ప్రభుత్వ పెట్టు బడులు పెరగాలని కోరారు. ఆదానీ సామ్రాజ్యం కుప్ప కూలిపోతుందని, రూ.10 లక్షల కోట్లు ఆవిరి అయిపో యిందని పేర్కొన్నారు. రూ.18 వేల కోట్ల ఎల్ఐసి షేర్లు దివాలా తీయించారని, ప్రజల సొ మ్మును, ఆదానికి దోచి పెట్టారని తెలిపారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజల పైన భారం మోపారని విమ ర్శించారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగులకు, స్కీం వర్కర్లకు వేతనాల పెంచలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాటం ద్వారా సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడులుగా, పెట్టుబడిదా రులకు అనుకూలంగా మార్చారన్నారు. ఎనిమిది గంటల పనిని 12 గంటలకు చేశారని, సమ్మె చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును లేకుం డా చేస్తున్నారని వాపోయారు. రైతులకు గిట్టుబాటు ధర లేకుండా, పనిముట్లు ఎరువులు ధరలు పెంచా రన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశాన్ని కేంద్రంలో మతోన్మాద బిజెపి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ లాంటి మత రాజ్యాలుగా మార్చాలని ప్రయత్నిస్తుందని తెలిపారు. మత రాజ్యాల్లో అభివృద్ధి కాలేదని చెప్పారు. ఏ మతం జోక్యం లేకుండా లౌకిక దేశంగా ఉండాలని కోరారు. వామ పక్షాలు తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని, నిర్వర్యం చేస్తున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో నిధులు కోత విధిస్తు న్నారని, ఉపాధి కూలి రూ.600 పెంచాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని, పట్టణాలకు విస్తరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల ప్రయివేట్‌పరం చేయటం, రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు పెట్టడం, రైతులు, ప్రజల పైన భారాల మోపడం కోసం అన్నారు. కార్మిక రైతు, కూలి వ్యతిరేక విధానాలకు, నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాల అమలు చేస్తున్నారని విమర్శించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్నారని తెలిపారు. మతోన్మాద బిజెపి నుంచి దేశాన్ని రక్షించ డానికి సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రామమోహన్, మనోహర్, శివకుమార్, బి.నారాయణ, ఐ.ఎన్. సుబ్బమ్మ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, సత్యనారాయణచారి, దస్తగిరిరెడ్డి, పాపిరెడ్డి, అన్వేష్, లక్ష్మీదేవి, జిల్లా నాయకులు భైరవ ప్రసాద్, చంద్రారెడ్డి, శివకుమార్, ఓబులేష్, సునీల్ కుమార్, గోపాల కృష్ణయ్య, వెంకటేష్, సుబ్బరాయుడు, మహబూబ్ తార, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అదేవిధంగా ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరును సకాలంలో వేయాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వార స్పందన, ముఖ ఆధారిత హాజరు, గడపగడపకు మన ప్రభుత్వం పనుల పురోగతి, ఇతర సంబంధిత రెవెన్యూ అంశాలపై వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని వీటికి సంబంధించిన అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అన్నారు. స్పందన కార్యక్రమానికి సంబంధించిన అర్జీలు తిరిగి ఓపెన్ కాకుండా చూసేలా పరిష్కారం చేయాలన్నారు. ముఖ ఆధారిత హాజరులో భాగంగా దీర్ఘకాలంగా పలువురు గైర్హాజరు గురించి కలెక్టర్ ప్రస్తావించారు. దీర్ఘకాలంగా గైర్హాజరు ఉన్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలనన్నారు. రెవెన్యూలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్, జెడ్‌పి సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌ఈఆర్ అండ్ బి దేవానంద్, డ్వామా పీడీ గంగా భవానీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ నాగజ్యోతి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటరావు, సాంఘిక సంక్షేమశాఖ డీడీ రాజ్యలక్ష్మి, సిపిఓ ఉమాదేవి, ఏపిఎస్ పీడీ సిఎల్ఎస్‌ఈ శ్రీహరి, ఐసిడిఎస్ పీడీ నాగశైలజ, కార్మికశాఖ అధికారి ఓంకార్‌రావు, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ నాగేశ్వర రెడ్డి, గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్‌రెడ్డి, ఈడీ బిసి కార్పొరేషన్ సుబ్రమణ్యం, డీడీ మైన్స్ ప్రసాద్, డిపిఒ లక్ష్మి, డిఎస్ఓ శంకరన్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాయచోటి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

భద్రతలేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఒపిఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఈ నెల 3వ తేదీన ధర్మస్థలిలో నిర్వ హించే సంకల్ప దీక్షను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్ పిలుపు నిచ్చారు. బుధ వారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంకల్ప దీక్ష పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకల్ప దీక్షలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు పోరాటంలో ఉండాలని కోరారు. సిపిఎస్, జిపిఎస్ ఏదైనా ఉద్యోగ దోపిడీ అని ఒపిఎస్ అమలే సామాజిక బాధ్యతని చెప్పారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేస్తామని ఎటువంటి హామి ఇవ్వనీ రాజస్థాన్, ఛత్తీస్‌గడ్ ప్రభుత్వాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఢిల్లీ ప్రభుత్వాలు ఒపిఎస్ అమలు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ముఖ్యమంత్రి జగన్ మాట తప్పి సిపిఎస్ కంటే కూడా ఘోరమైన జిపిఎస్‌ను అమలుకు పూనుకోవడం అన్యాయమన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్ నాయక్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఏదైనా సాధించకోగల మన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనరు సురేంద్రరెడ్డి రాయచోటి మండల ప్రధాన కార్యదర్శి రాజా రమేష్,చిన్న మండెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, కిఫాయత్, గాలివీడు మండల ప్రధాన కార్యదర్శి అమీనుల్లా పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతం

ప్రజాశక్తి-రాయచోటి

రాయచోటిలోని ఐకె పాఠశాలలో యూత్ ఐకాన్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. బుధవారం ముగింపు వేడుకలలో ముఖ్య అతిథులుగా రాయచోటి డిఎస్‌పి శ్రీధర్, మనోజ్ కుమార్ రెడ్డి, శివ గంగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ యూత్ ఐకాన్ వినయ్ కుమార్ జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ప్రోచాహించేలా కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచిదన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న ఐకె పాఠశాల వారిని ఆయన అభినందించారు. మనోజ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే నిర్వహించడం హర్షనీయమన్నారు. శివగంగిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు ఆరోగ్యవంతంగా తయారవుతారని చెప్పారు. ఐకె పాఠశాల కరస్పాండెంట్ ఇసక్‌అలీఖాన్, ఆర్గనైజర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. పోటీలల్లో విజేతలుగా బాలుర జట్టు దేవపట్ల హైస్కూల్, బాలికలు జట్టు కలిచేర్ల హై స్కూల్, రెండో స్థానం సాధించిన వారు బాలికలు నులివీడు హైస్కూల్, బాలుర గాలివీడు హైస్కూల్ జట్టు క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ బహుమతులు, ధృవపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస రాజు, అమర్నాథ్ రెడ్డి, వీరాంజనేయులు, లాలితమ్మ, సులోచన, పుష్ప, కరుణాకర్, అలీ, అన్నమయ్య జిల్లా పీడీలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : మండల పరిధిలోని రైతులకు సీనియారిటీ ప్రకారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేసినట్లు విద్యుత్ శాఖ ఎఇ వసంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఎలాంటి విద్యుత్ కోతలు అమలులో లేవన్నారు. రైతులకు 9గంటల నాణ్యమైన ఉచితవిద్యుత్‌ను వ్యవసాయానికి అందిస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సర్వీసులన్నీ నాలుగు నెలల వ్యవధిలో యుద్ధ ప్రాతి పదికన అందించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 736 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేయాల్సి ఉండగా 716 ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశామన్నారు. కొన్నిచోట్ల రైతుల పొలాల వద్ద సరైన దారి లేకపోవడంతో ఆలస్యం అవుతుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతిరైతుకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు దరఖాస్తు చేసుకున్న చోటునే ఎలాంటి సిఫారసు లేఖలు లేకుం డానే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసులపై ఏదైనా సందే హాలు ఉంటే నేరుగా విద్యుత్ శాఖాధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.

సినిమా థియేటర్లలో పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి: సినిమా థియేటర్లలో యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల మేరకు పరి శుభ్రత పాటించాలని డిఎం అండ్‌హెచ్‌ఒ కార్యాలయ ఎంపి హెచ్‌ఒ సరళ సూచిం చారు. బుధవారం తంబ ళ్లపల్లెలోని విజయథియేటరును తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు, తదితరాలను పరిశీలించారు. సినిమా చూసేందుకు వచ్చే ప్రేక్షకుల సౌకర్యార్థం పరిశుభ్రత తప్పనిసరి అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈమె వెంట ఎంపిహెచ్‌ఎస్ బాలపెంచలయ్య, కోసవారిపల్లి పిహెచ్‌సి, డిహెచ్‌ఒ సుమతి, ఎంపిహెచ్‌ఒ రమణలు ఉన్నారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు మండలంలోని శ్రీశారద విద్యామందిర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సి.చర్విత్ జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. జనవరి 28,29 తేదీలలో కాకినాడ పిఆర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలలో తన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సంద ర్భంగా విద్యార్థి సి.చర్విత్‌ను ఎంఇఒ యన్.వెంకటరమణ, కరస్పాండెంట్ శ్రీవాణిసనత్, తల్లిదండ్రులు ఉపాధ్యాయబృందం అభినందించారు.

సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలకడ: సర్పంచుల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని తాడేపల్లిలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సమావేశంలో మంత్రి, ప్రభుత్వ సలహాదారులను కోరినట్లు జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షులు చిదంబరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం తాడేపల్లిలో జరిగిన రాష్ట్ర సర్పంచుల సమావేశానికి హజరైనట్లు తెలి పారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, పార్టీ వ్యవహారాలు ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్లఅప్పిరెడ్డిల దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. గ్రామా లలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను సర్పంచులకు స్వాదీనం చేయా లని అన్నారు. స్పందన కార్యక్రమం దుర్వినియోగం కాకుండా తప్పుడు ఫిర్యా దులు ఇచ్చినవారిని శిక్షించాలని కోరారు.

'భారతీయుడు 2' షూటింగ్ తిరుపతి నుంచి గండికోటకు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'భారతీయుడు-2' సినిమా షూటింగ్ కోసం చిత్ర యూనిట్ తిరుపతి నుంచి కడప జిల్లా గండి కోటకు చాపర్ లో వచ్చి వెళ్తున్నారు స్టార్ నటుడు కమల్ హాసన్. భారతీయుడు 2 షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రంలో కమల్ హాసన్‌కు జంటగా కాజల్ అగర్వాల్ నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరణ్‌తో కలిసి ఉదయనిధి స్టాలిన్ నిర్మిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ఎక్కువభాగం రాయలసీమలో జరుగుతోంది. కడప జిల్లా గండికోటలో వేసిన ప్రత్యేక సెట్‌లో బ్రిటీష్ కాలం నాటి సన్నివేశాలు తీస్తున్నారు. కూరగాయలు, పశువుల అమ్మకాలు జరుగుతున్న మార్కెట్‌పై బ్రిటీష్ పోలీసులు దాడి చేస్తుంటే, కమల్ హాసన్ వారిని ఎదుర్కొనే సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారని తెలుస్తోంది. బిగ్ బాస్ తమిళ సీజన్ 6 షూటింగ్ ముగించిన తర్వాత కమల్ హాసన్ ఇప్పుడు పూర్తిగా చిత్రంపైనే దష్టి సారించారు. కమల్ హాసన్ ప్రతి రోజు తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో షూటింగ్ కోసం గండికోటకు వచ్చి వెళ్తున్నారు. కమల్ తో పాటు ఆయన స్టైలిస్ట్ అమత రామ్ కూడా ఇందులోనే ప్రయాణిస్తున్నారు. కమల్ చాపర్ లో స్పాట్ కు వచ్చిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



5న నూతన పరకామణిలో కానుకల లెక్కింపు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : తిరుమలలో నిర్మించిన నూతన పరకామణి భవనంలో ఫిబ్రవరి 5న కానుకల లెక్కింపు ప్రారంభంకానుంది. ఉదయం 9 గంటల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, గోమాత ప్రవేశం, గోపూజ, సుదర్శన హోమం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం కానుకలను వేరుచేయడం, లెక్కించడం చేపడతారని వివరించారు. తిరుమలలో స్వామివారి హుండీ కానుకలు లెక్కించడానికి బెంగళూరుకు చెందిన దాత మురళీకష్ణ అందించిన రూ.23 కోట్ల విరాళంతో అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన పరకామణి భవనం నిర్మించారు. కాగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 60,939 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 20,203 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.17 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రెండు కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం కలుగుతుందని వివరించారు.

ఘనంగా రావిళ్ల మాధవనాయుడు పుట్టినరోజు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

టిడిపి చిత్తూరు పార్లమెంటు టీఎన్టీయూసీ అధ్యక్షులు ఆర్.మాధవనాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయనను ఘనంగా సన్మానించిన అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, రాష్ట్ర ఐటీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.గోపీనాథ్, రాష్ట్ర తెలుగు యువత మీడియా కోఆర్డినేటర్ డి.జి.ధనపాల్, టీఎన్టీయూసీ నగరి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.జి.రాజేంద్ర, ఐటీడీపీ పుత్తూరు పట్టణ కోఆర్డినేటర్ ఈశ్వర్ యాదవ్, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్య, పుత్తూరు పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు భరత్ యాదవ్, ఐటీడీపీ సభ్యులు పవన్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



గృహనిర్మాణాలకు రూ.5లక్షలివ్వాలి : సిపిఐ



ప్రజాశక్తి- తిరుపతి సిటి

జగనన్న గృహాల నిర్మాణానికి రూ.1.80 లక్షలు చాలదని, ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు లబ్దిదారులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి ఆటోనగర్, అంబేద్కర్ కాలనీలోని కృష్ణారెడ్డి కాలనీలలో లబ్దిదారులచే సంతకాలను సేకరించారు. శివ, రామకృష్ణ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని 14వ వార్డులో బుధవారం కౌన్సిలర్ షేక్ షబానా, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం వార్డులోని ప్రజలకు చెత్త బుట్టలు అందజేశారు. తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం వార్డు సచి వాలయసిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలోవార్డు ప్రజలు పాల్గొన్నారు.

యువత దేశానికి వెన్నెముక

ప్రజాశక్తి-కురబలకోట: యువత దేశానికి వెన్నెముక లాంటి వారని సినీ యాక్టర్ మాణ్యం కృష్ణ పేర్కొన్నారు. స్థానిక గోల్డెన్ వాలీ కళాశాలలో బుధవారం ' యువ తరంగ్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు, సాధారణ ప్రజానీకానికి చట్టాలపై, రాజ్యాంగం పౌరులకు కలిపిస్తున్న హక్కులు, బాధ్యతల పట్ల ప్రజలను చైతన్య పరచాలనే లక్ష్యంతో యువతరంగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆర్థిక సంస్కరణలు దేశపురోగతికి దోహదం చేస్తుందని వెల్ల డించారు. సమాజాన్ని మరింత భాధ్యతాయుతంగా, చైతన్యవంతంగా మార్చడానికి తమవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమాన్ని రాయలసీమ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి : మండలపరిధిలోని పిట్టావాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ రాజగోపాల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు జగనన్న గోరుముద్ద, మధ్యాహ్నం భోజనపథకం ద్వారా విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టి కాహారాన్ని అంది స్తోందని తెలిపారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యా యులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, రమణారెడ్డి పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

రైతులు విధిగా ఇపంట నమోదు చేసుకోవాలని ఎడిఎ వైవి.రమ ణరావు అన్నారు. బుధవారం మండలంలోని గోరంట్లపల్లె, గ్యారంపల్లెలో రబీలో సాగు చేసిన పంటలను, ఇపంట నమోదు కార్యక్రమం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేయాలని తెలిపారు. ఇపంట నమోదు చేసుకున్న రైతులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి శ్రావణి, సర్పంచ్ రెడ్డెయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయండి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ: జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ లబ్ధిదారులను కోరారు. బుధవారం మండలంలోని బాటవారిపల్లి పంచాయతీలోని జగనన్న కాలనీని ఆమె సంద ర్శించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్లను పొందిన లబ్ధి దారులు ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేస్తే ప్రభుత్వ నుండి బిల్లులు వీలైనంత త్వరగా వచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ చరిస్మాంజలి, భరత్ పాల్గొన్నారు.

చిత్తూరులో లలిత జ్యువెలరీ ప్రారంభించడం హర్షనీయం





బంగారు ఆభరణాలను పరిశీలిస్తున్న మంత్రి రోజా, జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ఆరణి

లలిత జ్యువెలరీతో అనుబంధం మరువలేనిది: మంత్రిరోజా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరంలోని వేలూరు రోడ్డు చామంతిపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత జ్యువెలరీ షోరూంను బుధవారం క్రీడాశాఖ మంత్రి రోజా ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచ ఏసిన విలేకరుల సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ లలిత జ్యువెలరీతో తనకున్న అనుబంధం మరువలేనిదని పేర్కొన్నారు. తాను సినీరంగంలో ఉన్నప్పుడే చెన్నైలో ఉన్న లలిత జ్యువెలరీలోనే నగలు కొనుగోలు చేసే వారిని గుర్తు చేసుకున్నారు. లలిత జ్యువెలరీ అధినేత కిరణ్ కుమార్ అతి తక్కువ ధరలకు నాణ్యమైన బంగారు నగలను ప్రజలకు అందించడం అభినందనీయమన్నారు. గత 25 సంవత్సరాలుగా లలిత జ్యువెలరీతో తనకున్న అనుబంధంతో షోరూం ప్రారంభానికి వచ్చినట్లు తెలిపారు. షోరూమ్ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి రోజా ప్రారంభోత్సవానికి పిలవగానే వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మధ్యాహ్నం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లలిత జ్యువెలరీ షోరూమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డికి కిరణ్ కుమార్ ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 46వ జ్యువెలరీ దుకాణాన్ని చిత్తూరు నగరంలో ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. 46 దుకాణాలలో చిత్తూరు ప్రథమ స్థానంలో నిలవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు లలిత జ్యువెలరీ అధినేత కిరణ్ కుమార్ దంపతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే

గడపగడపకు మన ప్రభుత్వం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం గుడిపాల మండలం, బొమ్మసముద్రం సచివాలయం, గొల్లమడుగు నుంచి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్‌తో కలిసి గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తాగునీరు లేదని, రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మించాలని, ఇంటి పట్టాలు ఇప్పించాలని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గొల్లమడుగు సర్పంచ్ సౌధ, మండల అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ జనార్ధన్, వైస్ జడ్పీచైర్మన్ రమ్య, కోఆప్షన్ మెంబర్ కొలకిరణ్, అగ్రోస్ డైరక్టర్ రమణ పాల్గొన్నారు.



గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆరణి

3 నుంచి మంత్రి పెద్దిరెడ్డి పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

ప్రజాశక్తి- రొంపిచెర్ల: ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు రొంపిచెర్ల మండలంలో జరిగే పల్లెబాట కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 3వ తేదీ గానుగచింత, మోటుమల్లెల, బోడిపాటి వారిపల్లిలో పల్లెబాట కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే 4వ తేదీ బండకిందపల్లి, పెద్దగొట్టిగల్లు, చల్లావారిపల్లి, బొమ్మాయ్య గారిపల్లిలో, 5వ తేదీ రొంపిచెర్ల, జాన్లవారిపల్లి పెద్దమల్లెల, చిచ్చిలవారిపల్లి, చెంచెంరెడ్డిగారిపల్లి గ్రామపంచాయతీలలో మంత్రి పర్యటిస్తారని తెలిపారు. ఈసందర్భంగా పలు అభివద్ధి పథకాలను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. మంత్రి పర్యటనను అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు. మంత్రి పిఏ మునితుకారం, ఎంపీడీవో రాజేంద్ర, తహశీల్దార్ అమర్నాథ్, డాక్టర్ రాజా, ఎలక్ట్రికల్ ఏఈ రాంప్రసాద్‌రెడ్డి, ఏఈలు యోగానంద్, ఉమామహేష్, సర్పంచులు దేవలపల్లి నాగిరెడ్డి, సుధారాణి, చెంచురెడ్డి, శ్రీనాథరెడ్డి, కోట వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయం: మంత్రి రోజా



మంత్రి రోజాను ఘజమాలలతో ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి- విజయపురం: ప్రతిఒక్కరికీ ప్రభుత్వం పథకాలు అందించడమే ధ్యేయమని మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. బుధవారం మండంలోని కెవి.పురం పంచాయతీ పరిధిలోని ఎంఅగరంలో గడపగడపకు మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి ప్రభుత్వం సంక్షేమ పథకాలు తెలిపి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వం పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు పునరావతం కావాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదరించాలని కోరారు. గ్రామంలో సమస్యలుంటే తమ దష్టికి తెస్తే అధికారులతో మాట్లాడి పరిష్కారమని హామీ ఇచ్చారు. మంత్రికి గ్రామస్తులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో తహశీల్దార్ అమరేంద్ర బాబు, వైస్‌ఎంపీపీలు బాలాజీ, దశరథ రాజు, పార్టీ అధ్యక్షులు గోపీనాథ్, సింగల్‌విండో అధ్యక్షుడు హరిబాబు నాయుడు, నాయకులు గోవర్ధన్‌నాయుడు, అరుణాచలం, శివరాజు, పాండి, శేఖర్‌రాజు పాల్గొన్నారు.